THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	,, 14-00
3 నెలలకు	,, 7-00
విడిగా	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి 18 సంచిక 217 | హైదరాబాదు బుధవారం 18 ఆగస్టు 1965 4 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రి. నెం. H 92

100078

పసుపు ఉత్పత్తిని పెంపొందించే పథకం

హైదరాబాద్, ఆగస్టు 17

తెగుళ్లకు గురికాని ఎక్కువదిగుబడి మేలురకం పసుపు వ్యవసాయాన్ని వృద్ధిచేసే పథకం ఒకటి నాల్గవ ప్రణాళికలో చేర్చబడిందని వ్యవసాయమంత్రి నేడు శాసనసభలో చెప్పారు. ఈ స్కీముకు అనుసరించి రైతుకు ఎకరానికి రు.7 కొన్నున గరిష్టపరిమితిలో రు. 750 అధికంగా ఎరువుల వాడి పసుపు పంటను పెంచడానికై ఇవ్వడం అరుగుతుంది.

విదేశాలకు పసుపు ఎగుమతుల పెంపువిషయం గూడా ఆలోచించబడుతున్నదని వీరు తెలిపారు. పసుపునకు కనిష్ట ధరను ప్రభుత్వం నిర్ణయించ లేదని గూడా వీరు అన్నారు.

పంచదార ఉత్పత్తికై భారీఫ్యాక్టరీల ఏర్పాటు

ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలోఉన్నదని ఆహారమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 17

ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే ఉద్దేశ్యంతో భారీ పంచదార ఫ్యాక్టరీల ఏర్పాటుకు ఒక కమిటి ఆలోచిస్తున్నదని నేడు లోకసభలో ఆహార వ్యవసాయ మంత్రి సి. సుబ్రహ్మణ్యం తెలిపారు.

పంచదార ఎగుమతులపై ఇచ్చే సబ్సిడీని తగ్గించేందుకై ప్రభుత్వము ఇట్టి ప్రతిపాదనను ఆలోచిస్తున్నదని వీరన్నారు.

ఇట్టి పెద్ద ఫ్యాక్టరీల వల్ల సహకార చెక్కెర మిల్లులు ఇబ్బందుల్లో పడవా? అని ఎస్.జి. రంగా ప్రశ్నించాడు.

ఈ భారీ ఫ్యాక్టరీలు సహకార చక్కెర ఫ్యాక్టరీలతో పోటీ పడవని సహకార విభాగపు ఫ్యాక్టరీల ఉత్పత్తి మన దేశంలో వాడకానికి పెద్ద ఫ్యాక్టరీలు ఉత్పత్తిచేసే పంచదార విదేశాలకు ఎగుమతి చేయడానికి వాడుకోబడుతుందని మంత్రి వివరించారు.

ఈ సంవత్సరం ప్రభుత్వం ఎగుమతిచేసే పంచదారపై రు. 12కోట్లు సబ్సిడీగా ఇవ్వాల్సి ఉన్నదని ఆహార శాఖ డిప్యూటీమంత్రి శ్రీ డి.ఆర్. చ్యవన్ తెలిపారు.

కీన్యాలో 5 వేలమంది పోస్టల్ ఉద్యోగుల సమ్మె

నైరోబి, ఆగస్టు 17

కీన్యా-ఉగాండాలోని 5 వేలమంది పోస్టలుఉద్యోగులు సమ్మెకు దిగినందున నిన్న తపాల, టెలికమ్యూనికేషన్లపని స్తంభించి పోయింది. ఇటీవల పారిశ్రామిక ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు దృష్ట్యా పోస్టల్ ఉద్యోగులజీతాలలో హెచ్చింపుజరిగింది. అయితే ఆ హెచ్చింపుతీరాన్ని వెంటనే చెల్లించవలసిందని ఉద్యోగులు సమ్మెకుపూనుకున్నారు.

ఇంతకాలం ఆఫీసర్ కామన్ కేడర్ అధికారిటీవారి చట్టబద్ధమైన ఆమోదంలభించనందువల్ల ఈ చెల్లింపు ఆగిపోయింది.

అతర్వాత మరో 5వేలమంది సానుభూతి సమ్మెచేస్తామని బెదిరించారని, అది చట్టవిరుద్ధమని కీన్యా కార్మిక మంత్రి ప్రకటించారు.

పంజాబీసుబా సాధనకు సంత్ ఫతేసింగ్ ఆమరణ నిరశన దీక్ష

అమృత్‌సర్, ఆగస్టు 17

సెప్టెంబరు పదవతేదీలోపల పంజాబీ సుబా ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించకపోతే తాను ఆ రోజున ఆమరణ నిరాహార వ్రతం పూనుతానని అకాలీదళ అధ్యక్షులు సంత్ ఫతేసింగ్ ప్రకటించారు

సిక్కుల మహోన్నత మత పీఠమైన "అకల్ తఖత్" ముందు వీరు తమ నిర్ణయాన్ని ప్రకటించారు.

కచ్ సరిహద్దు వివాదంపై ఢిల్లీలో సంప్రదింపులు

కరాచి, ఆగస్టు 17

ఢిల్లీలో శుక్రవారంనాడు కచ్ ఒప్పందంపై పారదర్శమయ్యేముందుస్థాయి సమావేశానికి పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జె. ఎ. భుట్టో వస్తారు. తొలిసారి ఏడుగురు సభ్యుల ప్రతినిధివర్గం పాకిస్తాన్ నుండి రాగలదు. ఈనెలగురించి భారతదేశంలోని పాక్ హైకమిషనర్ ఎం. ఎ. హుసేన్ ఉంటారు.

నిత్యం పార్లమెంటుకు కాశ్మీర్ సంఘటనల నివేదన

శ్రీయుతులు వాజ్‌పాయి, భూపేష్‌ల సూచనకు ప్రధాని అంగీకారం

కొత్తఢిల్లీ, ఆగస్టు 17

జమ్మూ-కాశ్మీర్‌లో జరుగుతున్న సంఘటనలను గూర్చి ఎప్పటికప్పుడు రాజ్యసభకు తెలుపుతూ వుండాలని, నేడు లోకసభలో శ్రీ వాజపాయి, శ్రీ భూపేష్‌గుప్తా కోరారు.

దేశ భద్రత దృష్ట్యా వెల్లడించకూడనివి తక్క తక్కిన సమాచారం చాలునని వీరన్నారు.

ఈ సూచనను అంగీకరిస్తూ ప్రధాని శ్రీ లాలబహదూర్ శాస్త్రి, ఈ సమాచారాన్ని ఎలా అందచేయాలో యోచించి, సభాధ్యక్షులకి నివేదిస్తామన్నారు. అవసరమైనప్పుడు, సభ్యుల మీద మాకున్న విశ్వాసంతో, కొన్ని రహస్య విషయాలను కూడా చెప్పటానికి అభ్యంతరం లేదన్నారు.

శ్రీ వాజ్‌పాయి తొలుత మాట్లాడుతూ, జమ్మూ కాశ్మీరులో జరుగుతున్న సంఘటనలను, ప్రధానిగాని, రక్షణ మంత్రిగాని నిత్యంసభకు నివేదించాలని సూచించారు. దేశం పార్లమెంటు అప్రమత్తులై ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కచ్ ఒప్పందం మీద తమ అభిప్రాయం ఏదైనప్పటికీ, కాశ్మీర్ విషయంలో తాము ప్రభుత్వానికి పూర్తి సహకారాన్ని అందచేస్తాము అన్నారు.

కార్గిల్ పోస్టులను తిరిగి ఆక్రమించుకున్న మన జవాన్లను అభినందిస్తూ, శ్రీ వాజ్‌పాయి, ఈ విషయాన్ని పార్లమెంటులో ఎందుకు ప్రకటించలేదో తమకు అర్థం కాలేదన్నారు.

పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధిచెప్పాలని ప్రతిపక్షాల డిమాండు

విశ్వవిద్యాలయ అధికారులు అంగీకరించిన విద్యార్థుల డిమాండ్లు

హైదరాబాదు, ఆగస్టు 17

ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు విద్యార్థులకోర్కెలను అంగీకరించినమీదట విద్యార్థులు సమ్మెను విరమించినట్లుగా పాఠకులకువిదితమే. విద్యార్థులు ఈక్రింది డిమాండ్లను విశ్వవిద్యాలయ పాలకవర్గం అంగీకరించింది.

1. నూతన మూడు సంవత్సరాల డిగ్రీకోర్సు (బి.ఏ, బి.ఎస్‌సి, బి.కాం.) లో మొదటిసంవత్సరంలో డిటేన్ చేయబడిన విద్యార్థులు ఈ సప్లిమెంటరిపరీక్షలో రెండు సబ్జెక్టులకన్న ఎక్కువ ఫెయిలు కాకుండావుంటే రెండోసంవత్సరంలోకి ప్రమోట్ చేయబడుతారు.

2. ఈ విద్యార్థులకోసం ప్రభుత్వ అనుబంధకళాశాలల్లో అక్టోబర్ నుండి ఏప్రిల్ వరకు ప్రత్యేకతరగతులు నడుపుతారు. పైకళాశాలల్లో విద్యార్థుల సంఖ్యతో నిమిత్తంలేకుండా తరగతులు జరుగుతాయి.

3. ఈ ప్రత్యేకతరగతులకు హాజరైన విద్యార్థులకు ఏప్రిల్ చివరివారములో పరీక్షలుఉంటాయి. వారి ఫలితాలను సమయానికి వెలువరించి తద్వారా వారికి మూడోసంవత్సరం విద్యార్థులతోపాటు తమ చదువును కొనసాగించే అవకాశాన్ని కలిగిస్తారు.

4. ఈ మూడేళ్ళ డిగ్రీ కోర్సు (కొత్తనిబంధనలు) పద్ధతి వున్నంత వరకు పై ఏర్పాటు అమల్లో వుంటుంది.

5. ఇంజనీరింగు కోర్సులలో సిబ్బంది వగైరా లక్ష్యమైనతరాత సెప్టెంబర్ సెషన్‌లను ప్రారంభిస్తారు.

6. మూడేళ్ళఇంజనీరింగ్. ఐదేళ్ళ ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగు కోర్సుల పరీక్షనియమాలలో ఏలాంటితేడా వుండదు.

7. విశ్వవిద్యాలయంలోని కోర్సులకు సంబంధించిన సిలబస్‌లను ప్రతి విద్యాసంవత్సరం మొదటి టర్మ్‌లోనే విద్యార్థులకు అందించే ఏర్పాట్లుజరుగుతాయి.

8. ఇకమీదట విద్యార్థులందరు మార్కులమెమోరాండంతోపాటు తప్పనిసరిగా డబ్బు చెల్లించవలసి వుంటుంది. కాని ఆ మెమోరాండం దుసుం రూ.వకాకుండా ఇకనుండి 2 రూ.మాత్రమే ఉంటుంది.

9. కొత్త నిబంధనల బి. ఏ. కోర్సు పరీక్షలకు ఇకనుండి రెండుసబ్జెక్టులకు 10 రూ.లు, మూడు, నాలుగు, ఐదు సబ్జెక్టులవరకు 20 రూ. లు

మొత్తం పరీక్షకు 25 రూ.లు ఫీజు వుంటుంది.

10. సమ్మెలో పాల్గొన్న విద్యార్థులపై ఎట్టిచర్య తీసుకోనబడదు. సమ్మె కాలంలో సమోదుచేసిన కేసులు ఉపసంహరింపబడుతాయి.

కచ్ ఒప్పందాన్ని పాటించ రాదని అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 17

జమ్మూ-కాశ్మీర్‌లో శాంతి భద్రతలకు పాకిస్తాన్ భంగం కలిగించడం దృష్ట్యా కచ్ సరిహద్దువివాదం గూర్చి చేసుకున్న ఒప్పందాన్ని బుట్టదాఖలు చేయాలని నేడు లోకసభలో జనసంఘం, ప్రజాసోషలిస్టు, రిపబ్లికన్, సంయుక్త సోషలిస్టు పార్టీల ప్రతినిధులు కోరారు.

కచ్ ఒప్పందంపై రెండవ నాటి చర్చను నేడు జనసంఘ నాయకుడు యు.ఎం. త్రివేదీ ప్రారంభిస్తూ పాకిస్తాన్ దురాక్రమణ తత్వం రోజురోజుకూ బాగా వెల్లడవుతున్నదని భారత ప్రభుత్వం "కచ్" వంటి ఒప్పందాల చేసుకొని లొంగిపోతూఉంటే అదికల్పించే ఇబ్బందులకు అంతు ఉండబోదని అన్నారు.

కచ్‌లో దురాక్రమణకు దిగినప్పుడే భారత ప్రభుత్వం 1930 ఒప్పందము చెల్లనేరదని అనాల్సి ఉండెనని ఆ విధముగా చేసి ఉంటే జమ్మూ-కాశ్మీర్ పైకి సివిలియన్‌ల ముసుగులో సాయుధుల పంపి దాడిచేయడానికి పాకిస్తాన్ సాహసించి ఉండేది కాదని హెచ్.వి. కామత్ అన్నారు. భారత సైనికులు కార్గిల్ స్థావరాల తిరిగి ఆక్రమించుకోవడాన్ని ప్రశంసించారు.

బి. పి. వకారియా (రిపబ్లికన్) విదేశంలో అవిశ్రాంతిని పాకిస్తాన్ భారతదేశంతో శాంతియుతంగా మనగలుగడాన్ని ఎన్నడూ కోరదని బలప్రయోగంద్వారానే దానికి బుద్ధి చెప్పాలని కచ్ ఒప్పందం చేసుకున్న ఒక నెలలోగానే దాన్ని కాలరాచి కాశ్మీర్‌పై ప్రచ్ఛన్న దురాక్రమణకు దిగినందున ఈ ఒప్పందాన్ని పాటించరాదనికోరారు. ఆర్. ఎస్. యాదవ్ (ఎస్.ఎస్.పి) ప్రభుత్వం దేశసరిహద్దుల సమర్థంగా రక్షించే తత్వాన్ని పెంపొందించుకోవాలని ఇట్టి ఒప్పందాల చేసుకొని దురాక్రమణదారులకు లొంగిపోరాదని అన్నారు.

కాంగ్రెస్ సభ్యులు ఈ ఒప్పందాన్ని సమర్థించారు. కాని పాకిస్తాన్‌తో చేసుకొనే ఒప్పందాలవిషయమై జాగ్రత్తగాఉండాలని దానిమాటలకు విలువ ఇవ్వరాదని పాకిస్తాన్‌ను నమ్మగూడదని కోరారు.

మరో కాంగ్రెస్ సభ్యుడు కె. సి. పంత్ ఇండియా తన సైనిక మరియు సివిల్ పాటవాన్ని పెంపొందించుకొని పాకిస్తాన్‌వలె ఎక్కడపడితే అప్పుడు దెబ్బతీయడానికి పైనికంగా చొరవతీసుకోవాలని పాకిస్తాన్ దురాక్రమణ చర్యలవల్ల మనం ఈఅంశాన్ని గ్రహించాల్సి ఉన్నదని అన్నారు.

ఇండిపెండెంట్ సభ్యుడు ఫారూక్ అధోని కచ్ ఒప్పందాన్ని కాశ్మీర్‌లోని ఇటీవలి సంఘటనలకు ముడిపెట్టరాదన్నారు. భారతదేశం కచ్ ఒప్పందాన్ని గౌరవిస్తూనే కాశ్మీర్‌లో పాకిస్తాన్ గెరిల్లాలవల్ల ఏర్పడిన సమస్యాన్ని ఎదుర్కొనాలని గెరిల్లాలస్థావరాలపై బాంబులువేయడానికిగూడా వెనుకాడరాదని అన్నారు.

ఆచార్యకృపలానీ ఈ ఒప్పందాన్ని బుట్ట దాఖలుచేయాలని విదేశాంగ మంత్రుల సమావేశాన్ని రద్దు చేయాలని పాకిస్తాన్‌తో సంప్రదింపులు జరగరాదని కోరారు.

మరో ఇండిపెండెంట్ సభ్యుడు ప్రకాశ్‌వీర్ శాస్త్రి దురాక్రమణ దారులతో రాజీకి దిగే ప్రస్తావనే వద్దన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు దివేశ్ ఘట్టాచార్య కచ్ ఒప్పందంలో వలె చైనాతోగల సరిహద్దు వివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించడం మంచిదని చైనా పాకిస్తాన్‌లతో సర్దుబాటు చేసుకొనవలసిన అవసరం మనదేశానికి కలదని రాష్ట్రపతి కొంతకాలం అనడాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.

ప్రదీప్‌రేవు ప్రాజెక్టు నిర్మాణముపై స్పష్టీకరణ

లోకసభలో శ్రీ రాజబహదూర్ సమాధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 17

ఒరిస్సా ప్రభుత్వానికి అనుగ్రహం చూపాలనే ఉద్దేశంతో అక్కడి ప్రదీప్ రేవుప్రాజెక్టు నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టదనే వార్త నిజంకాదని నేడు లోకసభలో రవాణామంత్రి శ్రీ రాజబహద్దూర్ ఖండించారు.

ఒరిస్సా ప్రభుత్వం ఇప్పటికే ప్రదీప్ మైనింగ్ ప్రాజెక్టు ఇంకా ఇతర ప్రాజెక్టుల నిర్మాణాలలో చిక్కి ఉండడము వల్ల ఆర్థికంగా భారం పడిందనే ఉద్దేశంతోనే ఆ రేవు ప్రాజెక్టు నిర్మాణాన్ని కేంద్రప్రభుత్వము చేపట్టిందని శ్రీ రాజబహద్దూర్ వివరించారు.

శ్రీ సురేంద్రపాల్ సింగ్ ఇతరులు అడిగిన ప్రశ్నకు మంత్రి పై సమాధాన మిచ్చారు.

కాశ్మీర్ సరిహద్దు సంఘటనలపై ఉథాంట్ ఆందోళన

న్యూయార్కు, ఆగస్టు 17

సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ సమితిలోని పాకిస్తాన్ ప్రతినిధి అమ్జద్ అలీని కలిసి జమ్మూ-కాశ్మీర్‌లోకి పాకిస్తానీలు పెద్దపెట్టున చొచ్చుకొని వస్తుండటం, యుద్ధ విరమణ రేఖని ఉల్లంఘిస్తుండటముపట్ల తమ తీవ్ర ఆందోళనను పాకిస్తాన్ ప్రభుత్వానికి తెలుపవలసినదిగా కోరారు.

చైనాకు బియ్యం దొంగ రవాణా జరగడం లేదు

లోకసభలో ఆహార మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 17

బీహార్ నుండి చైనాకు దొంగచాటుగా బియ్యం రవాణా జరుగుతున్నదని కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలు నిరాధారమని నేడు లోకసభలో పశ్నలకాలంలో డిప్యూటి ఆహార మంత్రి శ్రీ డి. ఆర్. చవన్ ఖండించారు.

దొంగరవాణా జరుగుతున్నదని భావించిన బీహారు ముఖ్యమంత్రికూడా ఇప్పుడు తమవిషయంలో దర్యాప్తు జరిగిన తర్వాత సంతృప్తి చెందారని సప్లిమెంటరీ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

నేపాల్ గుండా చైనాకు బియ్యం దొంగరవాణా జరుగుతుందనే ఆరోపణ నిజంకాదని. అసలు నేపాల్ నుండి భారతకు ప్రతిసంవత్సర బియ్యం దిగుమతి అవుతూవుందని శ్రీ పి.సి. భారు వారి సమాధానమిస్తూ మంత్రి అన్నారు.

పాక్ గెరిల్లాలకు భారీ నష్టాలు

భారత రక్షణదళాలచే దుండగుల ఏరివేత

శ్రీనగర్, ఆగస్టు 17

శ్రీనగర్‌కు 34 మైళ్ళ దూరములో గల యుసె మార్గులో ఒక పోలీసు చౌకీపై గతరాత్రిపాయుధ పాకిస్తానీలు దాడి చేయగా భారత రక్షణ దళాలు వారిని తరిమికొట్టాయి.

ఈ దాడిలో దాదాపు 300 మంది పాకిస్తానీలు ఫిరంగులను, తేలికరకం మెషిన్‌గన్‌లను, మధ్యరకం మెషిన్‌గన్‌లను ప్రయోగించారని మన దళాలు తిరిగి కాల్పులు జరిపాయని ఈ రోజు వేకువజామువరకు ఈ కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయని తెలుస్తున్నది మనవైపు ఎట్టినష్టాలు జరుగలేదని పాకిస్తానీలలో ఎంత మంది చనిపోయింది గాయపడింది ఇంకాతెలియరాలేదని సూచింపబడుతున్నది.

దాడిదారులు భారత రక్షణ దళాలతో నేరుగా ఘర్షణలకుదిగక పోలీస్ చౌకీలపై దాడి చేయ పూనుకుంటున్నారని వారి చర్యలబట్టి ఊహించడమవుతున్నది.

ఇక్కడికి 120 మైళ్ళదూరంలోగల తిత్వాల్ విభాగంలో గూడా భారత రక్షణ దళాలు మరియు పాక్ దుండగులమధ్య కాల్పులు సాగాయి. భారీ నష్టాలతో దాడిదారులు పలాయనము చిత్తగిస్తున్నారు.

జమ్మూకు ఐదుమైళ్ల దూరములో గల ఒక గ్రామముపై ఆగస్టు 15వ తేదీన పాకిస్తానీలు దాడిచేయగా వారితో భారత రక్షణదళాలవారు పోరాడి 11 మంది పాకిస్తానీలు పట్టుబడ్డారు. పాక్ గెరిల్లాల ఆచూకీ తెలిపేవారికి రాష్ట్రప్రభుత్వం తగు పారితోషికాన్ని ఇవ్వనిశ్చయించింది కొన్ని చోట్ల పాకిస్తానీలు గ్రామాల లూటీ చేసి నిప్పంటిస్తున్నారు.

కార్పొరేషన్ టాక్సుతో సహా ఆదాయపుపన్ను

రాష్ట్రాలకు పంచివ్వాలని రాష్ట్రప్రభుత్వ అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 17

ఆదాయపుపన్నురూపంలో వచ్చే నికరాదాయాన్ని, కార్పొరేషన్ టాక్సుతోసహా, రాష్ట్రప్రభుత్వాల కిమ్మని కేంద్రప్రభుత్వాన్ని, నాల్గవ ఫైనాన్సు కమిషన్‌ను రాష్ట్రప్రభుత్వముకోరింది.

కంపెనీల లాభాలపై వేసేపన్నుల చట్టంలో కొన్ని మార్పులుచేశారు; దీనివల్ల కేంద్రానికివచ్చే ఆదనపుఆదాయంలో రాష్ట్రానికి వాటా రాకుండా పోతున్నది.

స్వతంత్రసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపాదించిన సభ వారిదృష్టికి తెచ్చే తీర్మానానికి సమాధానంగా ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఈ విషయాలను చెప్పారు.

కార్పొరేషన్ పన్నులోను, ఆదనపు లాభాలపన్నులోనూ రాష్ట్రానికి వాటాఇమ్మని చేసిన ప్రతిపాదనలను రాజ్యాంగానికి వ్యతిరేకమన్న వాదములో రెండవ; మూడవ ఫైనాన్సు కమిషన్లు తోసిపుచ్చినట్లు ఆర్థికమంత్రి చెప్పారు ఇందుకనుగుణంగా రాజ్యాంగంచట్టాన్ని సవరించమని రాష్ట్రప్రభుత్వం కోరగా కేంద్రము నిరాకరించిందని కూడా వీరు వెల్లడించారు.

నాల్గవ ఫైనాన్సు మిషన్ తన రిపోర్టును రాష్ట్రపతికి సమర్పించిందని, దానికొరకు రాష్ట్రం ప్రభుత్వం ఎదురు చూస్తున్నదని ఆర్థికమంత్రి చెప్పారు.

జంటనగరాలపై కాశ్మీర్ సంఘర్షణల ప్రభావం

ప్రభుత్వం తగు చర్యలను తీసుకొంటున్నదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 17

పాకిస్తానీ పట్టణాలు జంటనగరాలలోనూ, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోనూ విధ్వంసక చర్యలు సాగించకుండా కట్టుబిట్టాలు చేశామని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసన సభలో ప్రకటించారు.

సేవన్ డెమోక్రాట్ సభ్యులు శ్రీయుతులు వి. రామచంద్రరావు, రాంగోపాల్ రెడ్డి, స్వతంత్ర సభ్యులు శ్రీ రామచంద్రరావు దేశ పాండేలు ప్రతిపాదించిన తీర్మానంపై ఒక ప్రకటన చేస్తూ, ముఖ్య మంత్రి పైవిషయాన్ని వెల్లడించారు.

ఉస్మానియా వైద్యశాల ముందు "పాకిస్తాన్ జిందాబాద్" అని నినాదాలు ఇచ్చారన్న విషయం ప్రభుత్వానికి తెలుసా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి "ఆవిషయంతమ దృష్టికి వచ్చింది" అని చెప్పారు.

హైదరాబాదు పౌరులు కొందరు పాకిస్తానీయులతో సంబంధాలు గలిగి ఉన్నారని, ఆనుమతి పత్రాలు పరిమితమని లేకుండానే, హైదరాబాదు నుండి పాకిస్తానుకు, పాకిస్తాన్ నుండి హైదరాబాదుకూ రాకపోకలు సాగిస్తున్నారని శ్రీ రామచంద్రరావు దేశపాండే తీర్మానంపై మాట్లాడుతూ వివరించారు.

ఈ విధంగా రాకపోకలు సాగిస్తున్న వారి సంఖ్య ఎంత ఉంటుందో ప్రభుత్వానికి తెలుసా అని వీరు ప్రశ్నించారు పాకిస్తానుఅనుకూలురు కొందరు తమ కార్యకలాపాలనుసరించస్వేచ్ఛగా సాగిస్తున్నారని చెబుతూ, స్వాతంత్ర్యం వచ్చి 18సంవత్సరాలైనా వారి మనస్తత్వం ఇంకా పాకిస్తానుకు అనుకూలంగానే ఉన్నదన్నారు. పాకిస్తాన్ జిందాబాద్, కాంగ్రెస్ రాజ్ ముర్దాబాద్, హిందువులు ముర్దాబాద్ అనినినాదాలుచేయబడుతున్నాయనారు.

సిడ్నీ కాటన్ దొంగ తనముగా చేరవేసిన ఆయుధాలు, పోలీసు చర్యకు పూర్వం స్టేట్‌లో తయారైన ఆయుధాలు ఇప్పటికీ నగరంలో కొందరి వద్ద ఉన్నట్లు శ్రీ వి.రామచంద్రరావుచెప్పారు

తొండతో పాకిస్తాన్ కాశ్మీర్‌లో దురాక్రమణ జరిపినప్పుడు దాని ప్రభావం నగరంలో కనిపించిందని చెబుతూ, ఈసారి అట్టి ప్రభావం కన్పించగలదన్న భయాన్ని వీరు వ్యక్తం చేశారు.

శ్రీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సమ్మె సందర్భంలో ప్రత్యేకించి ముస్లిం దుకాణాలను వదిలి మిగిలిన వాటి మీదనే దాడి జరిగిందని చెబుతూ, నగర పరిస్థితుల పరిణామానికిది సూచన అని అన్నారు

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌కు ఆహ్వానం

న్యూఢిల్లీ, ఆగస్టు 17

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ భారత దేశానికి ఎప్పుడువారదలచినా వారికి అత్యంత ఆదరపూర్వకమైన స్వాగతం లభిస్తుందని ప్రభుత్వం తెలియచేసినదని విదేశ వ్యవహారాల ఉపమంత్రి దినేశ్‌సింగ్ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

గోదావరిపై బ్యారేజి నిర్మాణం

ధవళేశ్వరంవద్దనా, పోలవరంవద్దనా సందిగ్ధస్థితి

హైదరాబాద్, ఆగస్టు 17

శాసన సభలో శ్రీ శేషాచారము స్వల్పవ్యధి ప్రశ్నకు జవాబిస్తూ పి.డబ్ల్యు.డి శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మిశ్రా సంఘం వారి తుది నిర్ణయ నివేదికను సమర్పించినతర్వాతగాని గోదావరినదిపై బ్యారేజి నిర్మాణ విషయమై ఏ యొక్క నిశ్చితాభిప్రాయానికి వచ్చుటకు వీలుండదని తెలియపరిచారు. ధవళేశ్వరం వద్ద నిర్మించవలెనా లేక పోలవరం వద్దనా అని సందిగ్ధంగాఉన్నదని మంత్రిఅన్నారు. ధవళేశ్వరం వద్ద ఆనకట్ట జరుగుతూ బ్యారేజి నిర్మించినప్పటికీ నీరునిల్వ చేయుటకు ఎగువ కాల్వ ఒకటి ఉండక తప్పదన్నారు మంత్రి.

మిశ్రా సంఘంవారు పోలవరం వద్దనే బ్యారేజినిర్మాణాన్ని సిఫార్సు చేసినయెడల ధవళేశ్వరం ఆనకట్టను సరియైన పరిస్థితిలో పెట్టుటకు తగు ఏర్పాట్లు చేయక తప్పదని మంత్రి అన్నారు. మిశ్రా సంఘం వారు వారి తాత్కాలిక నివేదికలో ధవళేశ్వరంఆనకట్టను 14లక్షలు వెచ్చించి మరమ్మతు చేయవలెనని సిఫార్సు చేయగా ప్రభుత్వం దీనినంగీకరించి మరమ్మతు జరిపించారు.

ధవళేశ్వరం వద్ద ఆనకట్ట 114 సంవత్సరముల క్రితం నిర్మింపబడినందున చాలా పురాతనమైపోయినదని మిశ్రా సంఘంవారే అభిప్రాయపడినందున క్రొత్త బ్యారేజి నిర్మించు విషయమై తగు పరిశీలన జరుపుటకు ఒక ప్రత్యేక డివిజనల్ ఇంజనీయర్ నియమింపబడ్డారు.

పోలవరమువద్ద బ్యారేజ్ విశాఖపట్టణమువద్ద నిర్మింపబడ్డ కక్కుకర్మాగారమునకు గూడ నీరు సప్లయి చేయగలదని మంత్రి తెలియబరిచారు.

ధవళేశ్వరం, పోలవరంలకు పోటీపెట్టక పోలవరంవద్ద బ్యారేజు నిర్మించుతూ ధవళేశ్వరంఆనకట్టను ఎందుకు బాగుగా మరమ్మతు చేయకూడదని శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రశ్నించగా ముఖ్యమంత్రి నడుమ వచ్చి ఉక్కు కర్మాగారమునకు నీటి సరఫరా పోలవరంవద్ద బ్యారేజీ నిర్మాణముపై ఆధారపడదని జవాబిచ్చారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు అభివృద్ధి

230 బుల్‌డోజర్లు తెప్పించడానికి ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, ఆగస్టు 17

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద అయకట్టును అభివృద్ధి పరచుటకై యునైటెడ్ స్టేట్స్‌నుండి 81 రష్యా నుండి 51 యుగోస్లావియా నుండి 26 బుల్‌డోజర్లు దిగుమతి చేసుకొనడానికి అవసరమైన విదేశీ మారక ద్రవ్యాన్ని భారతప్రభుత్వం విడుదలచేసిందని నేడు శాసనసభలో వ్యవసాయ మంత్రి ఎ. జలరామిరెడ్డి తెలిపారు.

మొత్తం 230బుల్‌డోజర్లు తెప్పించడానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించిందని నాగార్జునసాగర్ నుండి 1966 జూలైలో వ్యవసాయానికై నీరు వదలబడుతుందని వీరు సూచించారు.

లోకసభలో ప్రతిపక్షాల వాయిదా తీర్మానాల త్రోసివేత

బీహారు సంఘటనలు రాష్ట్ర ప్రభుత్వ విషయమని స్పీకరు రూలింగ్

కొత్తఢిల్లి ఆగస్టు 7

కాశ్మీర్‌లో పాకిస్తానీ దుండగీకుల ప్రవేశంపై ప్రతిపక్ష పార్టీలవాయిదా తీర్మానాన్ని లోకసభ స్పీకరు సర్దార్ హుకుంసింగ్ నేడు తోసిపుచ్చారు. ఇలాగే ధరల పెరుగుదలమీద ప్రతిపాదించబడిన మరొక వాయిదా తీర్మానాన్ని వీరు తోసిపుచ్చారు. వచ్చే సోమవారం నుండి అవిశ్వాస తీర్మానం మీద చర్చ జరుగనున్నదని ఆ సందర్భంలో ఈ విషయాలను చర్చించవచ్చన్న నిదనతో వాటిని వీరు తోసిపుచ్చారు.

బీహారు సంఘటనలమీద ప్రతిపాదించబడిన తీర్మానాన్ని తోసిపుచ్చుతు స్పీకర్ హుకుంసింగ్ అదిరాష్ట్ర ప్రభుత్వ సమస్యకనుక ఇచట చర్చించుటకు వీలులేదు అన్నారు. పైనిక సహాయం రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనపై మాత్రమే ఇవ్వబడిందని శాంతి భద్రతల సంరక్షణ సైన్యానికి అప్పగించినపుడు మాత్రమే అది కేంద్ర ప్రభుత్వ భద్రత అవుతుందని వీరు వివరించారు.

ఇటువంటి విషయాలు లోగడ లోకసభలో చర్చించ బడ్డయనిగమ్యూనిస్టు సభ్యులు ప్రొఫెసర్ హిరన్ ముఖర్జీ అన్నారు. బీహారు సంఘటనలు చాల తీవ్రమైనవని కనుక వాటిని ఇచ్చట చర్చించాలన్నారు. కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి రేణు చక్రవర్తి.

కాని,స్పీకరు వీరి వాదనలను అంగీకరించలేదు ఇట్టి సంఘటనలు లోకసభలో చర్చించిన రుజువును శ్రీ ముఖర్జీ చూపగలిగితే చర్చకు అనుమతిస్తామని వీరు చెప్పారు.

పాకిస్తాన్ గెరిల్లాలకు ఆశ్రయం

భారత రక్షణదళాలచే దుండగుల ఏరివేత

శ్రీనగర్, ఆగస్టు 17

శ్రీనగర్‌కు 34 మైళ్ళ దూరములో గల యుసె మార్గులో ఒక పోలీసు చౌకీపై గతరాత్రిపాయుధ పాకిస్తానీలు దాడి చేయగా భారత రక్షణ దళాలు వారిని తరిమికొట్టాయి.

ఈ దాడిలో దాదాపు 300 మంది పాకిస్తానీలు ఫిరంగులను, తేలికరకం మెషిన్‌గన్‌లను, మధ్యరకం మెషిన్‌గన్‌లను ప్రయోగించారని మన దళాలు తిరిగి కాల్పులు జరిపాయని ఈ రోజు వేకువజామువరకు ఈ కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయని తెలుస్తున్నది మనవైపు ఎట్టినష్టాలు జరుగలేదని పాకిస్తానీలలో ఎంత మంది చనిపోయింది గాయపడింది ఇంకాతెలియరాలేదని సూ

ఇండోనీషియా స్వాతంత్ర్యదినోత్సవం

రాష్ట్రపతి, విదేశ వ్యవహారాల మంత్రుల అభినందన సందేశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 17

ఇండోనీషియా స్వాతంత్ర్య దినోత్సవము సందర్భంగా రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇండోనీషియా అధ్యక్షునకు ఈక్రింది అభినందన సందేశము పంపారు.

"ఇండోనీషియా స్వాతంత్ర్య దినోత్సవము సందర్భంగా భారత ప్రభుత్వము తరపున, భారతప్రజల తరపున, నాతరపున మీకూ, మీప్రభుత్వానికి, మీప్రజలకూ హార్దికాభినందనలు. మీకు సౌఖ్య సంపదలు చేకూరాలనీ, మీప్రజలు ప్రగతి మార్గములో సంక్షేమ సౌభాగ్యాలతో వర్ధిల్లాలనే మా ప్రగాఢమైన ఆకాంక్ష."

ఈసందర్భంగా భారత ప్రభుత్వ విదేశ వ్యవహారాల మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ఇండోనీషియా విదేశాంగ మంత్రికి ఈక్రింది సందేశము పంపారు.

"స్వాతంత్ర్య దినోత్సవ శుభసమయములో భారతప్రభుత్వంలో నా సహచరుల తరపున, నా తరపున మీకు హృదయపూర్వక అభినందనలు. మీప్రజలు ప్రగతి పథంలో సంక్షేమ సౌభాగ్యాలతో వర్ధిల్లాలని మా ప్రగాఢమైన ఆకాంక్ష.

టెక్స్టుబుక్‌ల కన్నా ముందుగా నోట్సు ప్రచురణ

దర్యాప్తు చేయించుటకు ముఖ్యమంత్రి వాగ్దానం

హైదరాబాద్, ఆగస్టు 17

నేడ తరగతి ఇంగ్లీషు టెక్స్టుబుక్ మార్కెట్టుకు అమ్మకమునకు రాకపూర్వమే దీనికి నోట్సు బహిరంగము కావడము తీవ్రంగా ఆలోచించవలసిన విషయమని దీని విషయమై తగు విచారణ జరుపబడునని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి నిన్న శాసనసభలో హామీ ఇచ్చారు.

శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, టి. వి. యస్. చలపతిరావు, టి. కె. ఆర్. శర్మగార్ల శాల్ అటెన్షన్ మోషన్‌కు జవాబిస్తూ ముఖ్యమంత్రి టెక్స్టుబుక్కుల వాస్తవ ప్రతులు అందడములో కొంత ఆలస్యమైనందున వాటిని ముద్రించి సకాలములో విద్యార్థులకు అందజేయుటలో కొంత జాప్యం జరిగినమాట వాస్తవమే అని ఒప్పుకున్నారు.

అకాలీ ఆరోపణలపై పంజాబు ముఖ్యమంత్రి ప్రకటన

కొత్తఢిల్లీ, ఆగస్టు 17

ప్రాంతీయ పథకాన్ని, తదితర కార్యక్రమాలను ప్రభుత్వము అమలు జరుపలేదని అకాలీవారు ఆరోపిస్తున్నారని, ఆ ఆరోపణలను విచారించుటకు ఒక విచారణ కమిటీని నియమించమని కేంద్ర ప్రభుత్వాన్ని కామురోరామని పంజాబు ముఖ్యమంత్రి శ్రీరామ్‌కిషన్ వెల్లడించారు.

కేంద్రము నియమించే విచారణ కమిటీ, ప్రాంతీయ పథకాన్ని, ప్రత్యేకముగా దానిలోని భాషా సమస్యకు సంబంధించిన భాగాన్ని చక్కగా అమలు జరుపుటకు తగిన సూచనలను చేయాలని వీరవారు.

....×

జులైనెలలో నూలు వస్త్రం ఉత్పత్తి

బొంబాయి, ఆగస్టు 17

1965 జులైలో ఆఖరువరకు అన్ని ప్రతి చెక్స్ మిల్లులో గల వస్త్రమునిల్వ 8.75లక్షల మెట్రిక్ టేళ్ళు. ఇందులో 1.87లక్షల మెట్రిక్ టేళ్ళు విక్రయం కానట్టి వస్త్రము. 1.88లక్షల మెట్రిక్ టేళ్ళు విక్రయింపబడిన వస్త్రం కలదు.

30మంది పాకిస్తాన్ దుండగుల వధ

శ్రీనగర్, ఆగస్టు 17

శ్రీనగర్‌కు వాయవ్యంగా భారత రక్షణ దళాలకు సాయుధ పాకిస్తానీలకు జరిగిన ఘర్షణలందు గడచిన మూడు దినాలలో ముప్పదిమంది పాకిస్తానీలు వధింపబడినారు. భారత దళాలు మూడుశవాలను మరో నాలుగు గుర్తుపట్టనీలులేని దేహాలను స్వాధీన పరచుకున్నవి.

కాశ్మీరు లోయలోని వరత్ర ప్రాంతాలలో అక్కడక్కడ జరిగిన ఘర్షణందు గూడా శత్రుదళాలు పలువురు సాయుధ పాకిస్తానీల వధించినవి. భారత సైనికులు కొందర్ని పట్టుకున్నారు. మరికొందరు వారే స్వయముగా వశులయినారు.

దురాక్రమణ గావించిన నిదర్శనాలు కొన్ని మన దృష్టిలోనికి వచ్చినవి. ఇటువంటి పనులు జరుగకుండ గట్టి కట్టుదిట్టములు చేయవలసిన అవసరము కలదు

ఈ దేవాలయాలు, మత సంస్థల ఆదాయాల యితర రంగములో వినియోగించుటను గూర్చి కొన్ని విమర్శలు చేయబడినవి. ఏఆశయాలతో ఈ మత సంస్థలు స్థాపితమైనవో ఆ ఆశయాల సాధనకొరకే యీ మత సంస్థల నిధులు ఉపయోగము కాగలవని కొందరు ఉద్ఘాటించినారు. ఈ మత సంస్థలకు సంబంధించిన వారి అభిప్రాయాలను పవిత్ర ఉద్దేశ్యాలను తప్పక గమనించవలసినదే. కాని దేశ, కాల, పాత్రముల ననుసరించి యీ సంస్థల నిర్వహణకు పోగా మిగిలిన డబ్బును విద్యా సంస్థల వంటి వానికొరకు ఉపయోగించినచో ఆక్షేపించవలసిన అవస్యకత లేదు మొత్తము మీద సెలక్టు కమిటీ పరిశీలన సందర్భములో యీ బిల్లు పైన ప్రకటితమైన భిన్నమైన అభిప్రాయాలను సావధానముగా సమాలోచించి, సమన్వయించి అవసరమైన సూచనలు గావించబడగలవని విశ్వసించుచున్నాము. సాధ్యమైనంత త్వరలో యీ బిల్లు శాసనము కాగలదని ఆశించుచున్నాము. తత్ఫలితముగా దేవాదాయ, ధర్మాదాయ సంస్థల నిర్వహణకు సక్రమమైన వ్యవస్థ యేర్పడగలదని విశ్వసించుచున్నాము.

జీడిగింజల ఎగుమతికి ప్రత్యేక బోర్డు స్థాపన

ఆలోచనలో వున్నదని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 17

ఎగుమతుల పెంపుదల మండళ్ళ కృషిని సమీక్షించటానికి శ్రీ ప్రభు మెహతా అధ్యక్షతను నియమించబడిన ప్రత్యేక సంఘం సమర్పించిన నివేదికలో, అల్లికం, లక్క, మిరియాలు, పొగాకు, జీడిగింజల విషయంలో ప్రత్యేక మండళ్ళను యేర్పాటు చేసే విషయం పరిశీలించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

ఆ నివేదిక ప్రచురణఅయిన దగ్గర నుంచీ, అనేక వర్గాల నుంచీ సమాచారం లోపం ప్రభుత్వానికి అనేక లేఖలువచ్చాయనీ, ఈ విషయాన్ని సాకల్యముగా చర్చించి, అల్లికం, లక్క, నల్లమిరియాలు, పొగాకులకు ప్రత్యేక సంస్థలవసరం లేదన్నిర్ణయానికి ప్రభుత్వము వచ్చినదనీ, జీడిగింజల విషయములో ప్రత్యేక సంస్థ అవసరమని భావించి, దానిని వెలకొల్పే విషయాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నారనీ ఆ ప్రకటనలో వెల్లడించారు.

జీడిపంట తీవ్రతర అభివృద్ధి, జీడిగింజల కాలూకు యితర ఉత్పత్తుల అభివృద్ధి విషయములో లోకబాధన్ సంఘం చేసిన సిఫార్సులన్నింటినీ అమలు జరుపుతున్నారనీ కూడ తెలియ జేయబడింది.

నల్లమిరియాల ఎగుమతి విషయంలో, నల్లమిరియాలను ఉత్పత్తి చేసి యెగుమతి చేస్తున్న ప్రధాన దేశాలతో భారత ప్రభుత్వము సంప్రదింపులు జరుపుతున్నదనీ, యీ సంప్రదింపులు యింకా పూర్తికానందున ధరలను క్రమబద్ధం చేయడానికీ, విస్తృతప్రాతిపదికపై ఎగుమతిరోటాల పద్ధతినీ, నల్లమిరియాల ఎగుమతికి సంబంధించిన యితర చర్యలనూ అమలు పరచరాదని ప్రభుత్వం నిర్ణయించినట్లు నల్లమిరియాలు యథేచ్ఛగా ప్రస్తుతంపలే పశాఖలను బాధలు చేసి ఎగుమతి లైసెన్సులు పొందవచ్చని కూడ ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

—....

క్రిమి సంహారకాల వాయువు పీల్చడం వల్ల నలుగురి మృతి

ఫిరోజ్‌పూర్, ఆగస్టు 17

ముక్తసార్ సబ్ డివిజన్ లోని కాంజేవాలి అరూరెవాలి గ్రామాలలో పత్తిచేలపై క్రిమి సంహారకాల చల్లడములో ఆ విషవాయువు పీల్చడంవల్ల నలుగురు చనిపోయినారు.

మరోఇద్దరు ముక్తసార్ ఆస్పత్రిలో స్పృహారాని స్థితిలో పడిఉన్నారు.

ఈ క్రిమిసంహారకాల చల్లడములో గత సంవత్సరం ఫిరోజ్‌పూర్ జిల్లాలో పలువురు మరణించారు.

ఆంధ్ర విశ్వావసు సం॥
శ్రావణ కృష్ణ షష్ఠి రా 9-57
అశ్విని రా 8-29
సావ 4-19 మొ: 5-59 వరకు
[శాలివాహనశకము: 27-5-1887]
18-8-1965 బుధవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

18 ఆగస్టు 1965 బుధవారం

దేవాదాయ, ధర్మాదాయాల బిల్లు

—o—

హిందూ దేవాదాయ, ధర్మాదాయాల బిల్లు ఒకటి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రవేశపెట్టబడినది. కొంత చర్చ జరిగిన తరువాత యీ బిల్లు ఉభయ శాసనసభల సమష్టి సెలక్టు కమిటీకి నివేదించబడినది. ఈ బిల్లును ప్రవేశపెట్టుచు న్యాయశాఖామంత్రి యీ బిల్లు హిందూమత సంస్థలకే కాక సిక్కు, పార్సీ, జైన, బౌద్ధమత సంస్థలకు గూడ వర్తించగలదని తమ ప్రసంగములో తెలిపినారు. అనగా ముస్లిం మత సంస్థలకు మాత్రమే యీ బిల్లు వర్తించదన్నమాట. మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ శాసనసభలో యిటువంటి బిల్లు ఒకటి చర్చకు వచ్చినది. ఈ బిల్లుప్రకారము ఒక ద్రవ్య నిధి స్థాపితము కాగలదు. దీనిని కొద్ది ఆదాయాలుగల దేవాలయాలు వినియోగించుకొను అవకాశము కల్పించబడును. ఈ బిల్లు ప్రకారము ప్రతి మతసంస్థ ప్రతి దేవాలయము రిజిస్టర్ కావలసి యుండును; ప్రతి హిందూ దేవాలయము ఒక వేద పాఠశాలనుగూడ నిర్వహించవలసి యుండును.

కొంతకాలము క్రిందట కేంద్ర ప్రభుత్వము హిందూమత సంస్థల వ్యవహారాలను పరిశీలించుటకు శ్రీ సి.పి. రామస్వామి అయ్యర్ అధ్యక్షతన ఒక సంఘమునియమించియుండెను. సమగ్ర విచారణ తరువాత ఆ సంఘము ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించి యున్నది. ప్రతిరాష్ట్రములోనిదేవాదాయ, ధర్మాదాయ సంస్థల వ్యవహారాలను సక్రమముగా నిర్వహించుటకు ఒక చట్టము చేయవలెనని సి.పి.రామస్వామి అయ్యర్ కమిటీ నివేదించి యుండెను. ఈ సూచన ప్రకారము ప్రస్తుత బిల్లు ప్రవేశపెట్టబడినదని న్యాయశాఖామంత్రిగారు చెప్పినారు. సెలక్టు కమిటీ తన పరిశీలన సందర్భములో శ్రీ రామస్వామి అయ్యర్ కమిటీ సూచనలో అన్నింటిని దృష్టిలో ఉంచుకొనగలదని విశ్వసించుచున్నాము.

శాసనసభలో జరిగిన చర్చ సందర్భమున అనేక సూచనలు చేయబడినవి. ట్రస్టీల నియామకమును గూర్చి, పూజారుల నియామకమును గూర్చి, ఆస్తుల నిర్వహణను గూర్చి, దేవాలయాల పరిసరాలలో మద్యనిషేధమును గూర్చి, దేవాలయాల భూమి కౌలు యేర్పాటులను గూర్చి, దేవాలయాల డబ్బు ఆడిట్‌ను గూర్చి అనేక సూచనలు చేయబడినవి. ఈ సూచనలన్నింటిని సెలక్టు కమిటీ పరిశీలించి యీ బిల్లుకు సమగ్ర స్వరూపము యీయగలదని విశ్వసించుచున్నాము. దేవాదాయ, ధర్మాదాయ సంస్థల ఆస్తులు, నిధులు దుర్వినియోగమైన నిదర్శనాలు, భూములను

హిందీ సాహిత్య సంపదను పెంపొందించడానికి కృషి

రాష్ట్రమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఉద్ఘాటన

హైదరాబాద్, ఆగస్టు 17

దక్షిణ భారత హిందీ ప్రచారసభ-ఆంధ్ర కార్యాలయ భవన ప్రాంగణములో స్వాతంత్ర్య దినోత్సవం, హైదరాబాదుజిల్లా హిందీ ప్రచారక సమ్మేళనము హిందీ యోగ్యతాపత్ర వితరణోత్సవము అత్యంత వైభవముగా జరిగాయి.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ-ఆంధ్ర ఉపాధ్యక్షులు శ్రీ నరసింహప్రసాద్ జయస్వాల్ జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ స్వాతంత్ర్యాన్ని ఎన్నెన్నో త్యాగాలుచేసి సంపాదించుకొన్నాము. ఆ స్వాతంత్ర్యాన్ని నిలుపుకోవడానికి మన దేశాన్ని అభివృద్ధి పథాన నడిపించడానికి దేశ ప్రజలందరూ ఎంతో శ్రమించవలసి ఉందని ఉద్బోధించారు.

మధ్యాహ్నము రెండున్నర గంటలకు హైదరాబాదుజిల్లా హిందీ ప్రచారకమండలి సమ్మేళనము ఉస్మానియా విశ్వవిద్యాలయ హిందీ విభాగాధ్యక్షులు డా॥ రామనిరంజనపాండే గారి అధ్యక్షతను ప్రారంభమైంది. కుమారి సరోజిని ప్రార్థనతో కార్యక్రమము ప్రారంభమైంది. దక్షిణ భారత హిందీ ప్రచారసభ - ఆంధ్ర కార్యదర్శి శ్రీ శ్రీ. రా. రాంగోపాలి స్వాగతం చెబుతూ సభ కార్యకలాపాలను వివరించిరి. ప్రచారక మండలి కార్యదర్శి శ్రీ ఎల్. బలరామిరెడ్డిగారు నివేదిక చదివిరి.

గౌ. శ్రీ పి. వి. నరసింహారావు ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖామాత్యులు తమ ప్రారంభోపన్యాసములో దక్షిణ భారత హిందీ ప్రచారసభ చేస్తున్న కృషికి సంతోషము తెలుపుతూ హిందీ సాహిత్య సంపదను పెంపొందించడానికి మరింత కృషిచేసి హిందీని జాతీయ భాషగా పుష్టిమంతంగా రూపొందించవలసిందని సలహా ఇచ్చారు ఆ విధముగా హిందీని అభివృద్ధిపరిస్తే భాషా వివాదమనేది తల ఎత్తదు. హిందీ జ్ఞానంతటదే రాజభాష కాగలుగుతుంది. అదే విధముగా ప్రభుత్వము కూడా హిందీకి విద్యాపథకాలలో ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. విశ్వవిద్యాలయాలుకూడా అందుకు పూనుకోవాలి. రాష్ట్రాల్లో ప్రాంతీయభాషలకు ప్రథమ స్థానాన్నిచ్చి, దేశానికి లింకు భాషగా హిందీకి అంతర్జాతీయముగా మరొక భాష ఆంగ్లానికి పాఠ్యప్రణాళికలో ఖచ్చితమైన స్థానాన్నివ్వాలి. ఆ విధముగా అయితే దేశంలో కూడా అంతర్రాష్ట్రీయముగా భాషా మూలకమైన సమస్య ఏర్పడదు. యీ సంవత్సరము డిసెంబరులో తెలుగును అధికార భాషగా చేయలేకున్నామనీ ఇతర భాషా పండితుల వేతనాలతో పాటు హిందీ పండితులకుకూడా సముచితమైన వేతన శ్రేణులు లభింపగలవని ఆశిస్తున్నామనీ జాతీయ భాషగా హిందీని నిలబెట్టడానికి హిందీ ప్రాంతాలకంటే ఇతర భాషా ప్రాంతాలలోనే ఎక్కువ కృషి జరుగవలసి ఉంటుంది అని అన్నారు.

ఆంధ్ర సభ ఉపాధ్యక్షులు శ్రీ జయస్వాల్ గారు దక్షిణ భారత హిందీ ప్రచార సభను పూజ్యబాపూజీ 1918లో స్థాపించినది. లగాయితూ హిందీ ప్రచారానికి జరిపిన కృషి సామాన్యమైనది కాదనీ లక్షలాది విద్యార్థులను, పండితులను, కవులను, ఉపాధ్యాయులను రచయితలను తయారు చేసిన ఘనత మరువరానిదనీ ఉద్ఘాటించిరి.

డా॥ రామనిరంజన్ పాండే గారు తమ అధ్యక్షోపన్యాసమిస్తూఅత్యున్నత దేశమైన రష్యా మొదలైన దేశాలలో రష్యన్ భాష జాతీయ భాషగా వ్యవహరింపబడుచున్నట్లే మన దేశములో కూడా ఒక జాతీయ భాష ఉండడము అవసరమనీ హిందీ ప్రచారములో తొందరపడవలసిన అవసరము లేదనియు రాదనియు చెప్పిరి.

హిందీ పండితుల వేతన స్కేళ్ళ గురించియు వారి నియామకములను గురించియూ హిందీ పీఠాధిపతులు పెంచవలసిన అవసరమును గురించియూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్నీ విశ్వవిద్యాలయాలీ కోరుతూతీర్మానములు చేయబడినవి.

—.—

అమెరికా ప్రయాణీకుల విమానానికి ప్రమాదం

షికాగో, ఆగస్టు 17

న్యూయార్కు నుండి యిచ్చటికి వస్తున్న ప్రయాణీకుల విమానం, మిచిగన్ సరస్సులో కూలిపోయింది. దీనిలో 80 మంది ప్రయాణీకులు ఉన్నారు.

ఇది అమెరికాకు చెందిన లోయింగ్ 727 జెట్ విమానం. అర్ధ గంటలో విమానాశ్రయంలో దిగనున్న దనగా ఈ దుర్ఘటన జరిగింది.

రాజధాని నగరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హైదరాబాదు, ఆగస్టు 17

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున రాష్ట్రమంతటా జరిగిన ఉత్సవములలో అందరు నాయకులుచేసిన ప్రసంగాలలో ముఖ్యసారాంశము దేశమునకు హాని కలిగించు కార్యములను మాని ప్రజలందరు దేశసరిహద్దులను, సమగ్రతను రక్షించుటలో కేంద్ర ప్రభుత్వమునకు కలసికట్టుగా మద్దతు నివ్వవలెననుటయే.

రాష్ట్రములోని 20 జిల్లాల కేంద్రములలో ఈ ఉత్సవములు జరుపబడినవి. వరంగల్ జిల్లాకలెక్టరు పరేడు సందర్భమున వందనస్వీకారముచేశారు. మిగతా పెద్దపెద్ద పట్టణములలో తాలూకా కేంద్రములలో కూడా ఈ ఉత్సవములు జరుపబడ్డాయి.

మితవాద కమ్యూనిస్టు పార్టీవారు హిమాయత్‌నగర్‌లో వారి కార్యాలయమువద్ద ఈ ఉత్సవమును నిరాడంబరముగా జరిపారు. శాసన మండలి సభ్యుడు శ్రీ మక్దుం మొహియొద్దీన్ పతాకమును ఎగురవేశారు. వారిపార్టీ సంస్థ కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖర రెడ్డి ఇంకా యితరులు ఈ సమావేశమునకు హాజరయినారు. కాని వారెవ్వరూ ప్రసంగించలేదు.

కమ్యూనిస్టులుగాని, యస్. యస్. పి. వారుగాని ఈ ఉత్సవములలో పాల్గొనుటకు ముందుకు రాలేదు.

నగరములో పలు ప్రదేశములలో నాయకులు స్వాతంత్ర్య దినోత్సవములు జరిపి జాతీయ పతాకములను ఎగురవేశారు. కాచిగూడా మండల్ కాంగ్రెసు సంఘము కార్యాలయము వద్ద శ్రీ అహ్మదుల్లాఖాన్ జాతీయ పతాకమును ఎగురవేసి కార్మికుసమస్య విషయమై మాట్లాడుతూ దేశములో జాతిమత విభేదములు లేక ఐకమత్యత యేర్పడిన దేశము అజేయము కాగలదని పాకిస్తానీయుల దురాక్రమణను ఎదుర్కొనుటలోని దేశలోని ముస్లిములు అందరికంటె ముందు శ్రేణిలో ఉండగలరనివామి యిచ్చాడు.

జ్యోతిర్వేద సంసత్

మైలారుగడ్డ కార్యాలయమువద్ద సంసత్ అధ్యక్షులు వి.టి.వి రామానుజస్వామివారు జాతీయ పతాకమును ఎగురవేశారు. సంసత్ విద్యార్థులు జాతీయ గీతమును పాడిరి. పురప్రముఖులు అనేకులు ఈ ఉత్సవంలో పాల్గొనిరి.

శ్రీ మదాచార్య రఘునాథచక్రవర్తిగారి అధ్యక్షతన సభ జరిగినది జాతీయ పతాకము త్రివర్ణ పతాకము అని సంస్కృతంలో ఉచ్చరించిన అందం ఏ ఇతర భాషలలో ఉచ్చరించినను రాదు. అట్లే సంస్కృతము రాజభాష కానంతవరకు భారతీయులలో ఏకత్వము కుదురులు దుర్లభము సంస్కృతము రాజభాష అనప్పుడే నేను భారతీయుడనని సగర్వముగా చెప్పగలను అర్హత భారతీయులకు లేనున. ప్రపంచములో ప్రతిదేశంలో ఇంగ్లీషు నకుగల గౌరవపీఠం ఈనాడు సంస్కృతమునకుతప్ప మరే ఇతర భాషలకును లేదు. కాన అట్టి గౌరవ ప్రతిష్ఠలుగల భారతీయుల మాతృభాషయగు సంస్కృతమును భారతదేశ రాజభాషగా నిర్ణయించినచో భారతీయ రాజనీతిజ్ఞులందరు తమ తమ మాతృఋణమును దీర్చుకొనుటేకాక తాము తరించి ఇతరులను తరింపజేసి లోకకల్యాణమును చేకూర్చినవారగుదురని పండిత విజయళ్ళ మాధవశర్మనిద్ధాన్తి నుడివిరి.

సంసత్ ఉపాధ్యక్షులు శ్రీ అనుముల రామనాథశాస్త్రిగారు సంస్కృత భారతములో కొన్ని రాజకీయ ఘట్టములను చదివి సంస్కృతమునకుగల ప్రతిభను చాటిరి.

అధ్యక్షులు తమ భాషణములో సంస్కృతమునకే రాజభాష కాగల అర్హత కలదనియు హిందీని రాజభాషగా చేసినచో భారతీయులను ఏకత్రాటి మీద నడపుట రాజకీయ నాయకులకు ప్రభుత్వమునకు సాధ్యపడదనియు వాక్రుచ్చిరి.

కార్యదర్శి వి. సూర్యనారాయణ సిద్ధాంతి జ్యోతిశ్శాస్త్ర రీత్యా ఏనాటికైన సంస్కృతమే రాజభాష కాగలదనియు అనను ఆందోళన అవసరమనియు నుడివారు.

అసిఫ్‌నగర్

15-8-65 నేడు ఉదయము అసిఫ్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలయందు స్వాతంత్ర్యదినోత్సవము జరుపబడెను. ఉదయం 8-30 గంటలకు ప్రభాత్ భేరి జరుపబడెను-బాలకులు విద్యార్థులు ఊరేగింపు జరిపిరి ప్రధానోపాధ్యాయులు శ్రీ షేక్ అహమ్మద్ దారు 8-30 గంటలకు పతాకావిష్కరణోత్సవము జరిపిరి-తరువాత ఉర్దూలోను, తెలుగులోను ఉపన్యాసములు ఇవ్వబడినవి- పిల్లలు స్వాతంత్ర్య గీతములు పాడిరి- ఐస్ క్రీం కాంగ్రెసు ప్రసిడెంటు పయ్యాద్ అహమ్మదు ఉపన్యసించిరి- మహ్మదు అలీఖాన్ వందనములతో సభ ముగిసెను- తదుపరి పిల్లలకుమిఠాయి పంచిపెట్టబడెను.

జీవనజ్యోతి సంఘం

సైదాబాద్ జీవన్ జ్యోతి సంఘ సభ్యులు స్వాతంత్ర్య దినోత్సవము జరుపుకున్నారు.

జనరల్ సెక్రటరీ శ్రీ యం.యస్ లక్ష్మణ్ రావుగారు పతాక ఆవిష్కరణము చేసినారు. బాలబాలికలు కూడి జాతీయగీతము పాడగానే యం.యస్ లక్ష్మణ్ రావుగారు దేశచరిత్ర గూర్చి దేశనాయకుల గూర్చి నెహ్రూ చరిత్ర గూర్చి విద్యార్థుల గూర్చి ఉపన్యాసము ఇచ్చినారు

ధరలు పెంచకుండ పేదప్రజలపై భద్ధ తీసుకొనవలసిందిగా ప్రభుత్వమును కోరిరి.

చిక్కడపల్లి ప్రాథమిక పాఠశాల

15-8-1965 నేడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చిక్కడపల్లి పంథొమ్మిదవ స్వాతంత్ర దినోత్సవము జరుపబడెను శ్రీ భీశాజీ ప్రధానోపాధ్యాయుల వారు పతాకారోహణము చేసి దేశాభివృద్ధిని విద్యాభివృద్ధిని గురించి ఉపన్యసించిరి. ఆటల పోటీ వ్యాసరచన పోటీలు జరుపబడెను. బాలురకు మిఠాయిమరియు బహుమతులు ఇవ్వబడెను.

నారాయణగూడా బాలికల ఉన్నతపాఠశాల

15-8-65వ తేదిన నారాయణగూడ బాలికల బహుశార్థ సాధక ఉన్నత పాఠశాలలో 18వ స్వాతంత్ర్య దినోత్సవము పద్మభూషణ మాడపాటి హనుమంతరావు పంతులుగారి అధ్యక్షతన జరిగినది. బాలికల వందే మాతర గీతముతో కార్యక్రమమారంభమైనది. పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కస్తూరి ప్రసాదుగారు బాలికలకు అధ్యక్షులను పరిచయము గావించిరి. శ్రీ పంతులుగారు పతాకావిష్కరణము గావించి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను గురించి ఉపన్యసించిరి.

ఈ ఉత్సవమునకు కార్యనిర్వాహక వర్గమును పాఠశాల ఉపాధ్యాయినీ బృందము విచ్చేసిరి. బాలికల జాతీయ గీతముతో కార్యక్రమము ముగిసినది. తదుపరి బాలికలకుస్వీట్స్ పంచబడినవి.

జనతాజీయ ప్రకాశ హిందీ విద్యాలయం

జనతాజీయ ప్రకాశ హిందీ విద్యాలయ ఉన్నత పాఠశాల చౌరాహాలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వాతంత్ర్య దినోత్సవమును జరిపిరి ఉదయం విద్యార్థులు ఊరేగింపుగా వివిధ వీధులలో తిరుగుచూ విద్యాలయమును చేరుకొనిరి. 9 గంటలకు విద్యాలయపు విద్యార్థిని కుమారి విజయలక్ష్మి (రెండవ తరగతి) హస్తములద్వారా పతాకారోహణ జరిగినది. తరువాత సభ జరిగినది. సభకు విద్యాలయపు ప్రధానోపాధ్యాయులు శ్రీ డి. ఎం. శంకరరావు బి. ఎ. బి. ఇ. డి. గారు అధ్యక్షత వహించిరి. శ్రీ ఎం. రామేశ్వర్ రెడ్డి కార్యదర్శి ఉపాధ్యాయవర్గము శ్రీ నారాయణదాస్ హిందీ ఉపాధ్యాయులు మాస్టర్ సత్యనారాయణ మాస్టర్ జయకరణ్ పుస్తకాలయ మంత్రి విద్యార్థి సంఘము స్వాతంత్ర్య దినోత్సవముపై ఉపన్యసించిరి. విద్యార్థులు జాతీయ గేయములు పాడిరి. తదుపరి ప్రధానోపాధ్యాయులు తమ ఉపన్యాసములో విద్యార్థులు క్రమబద్ధులై యుండుటకు మరియు బాగుగా చదివి ఉత్తమ దేశపౌరులుగా కావలయునని బోధించిరి. సభ ముగిసిన తరువాత విద్యార్థులకు మిఠాయి పంచబడినది.

విశ్వభారతి ఎంటర్ ప్రైజెస్

చిక్కడపల్లి, బేగంబజార్‌లోని "బాల భారతి" ప్రాథమిక పాఠశాలలు చిక్కడపల్లి బాలానంద సంఘము, చిక్కడపల్లి పోస్టల్ బ్యూరోల సంయుక్త ఆధ్వర్యములో విశ్వ భారతి ఎంటర్ ప్రైజెస్‌వారు 18వ స్వాతంత్ర్య దినాన్ని జరిపారు. ముఖ్య అతిథి శ్రీ డి. నాగరాజుగారిని కార్యదర్శి సి సూర్యప్రకాశరావు పుష్పమాలలు కృతుణ్ణిచేసి అభ్యర్థించారు. శ్రీ రాజుగారు పతాకావిష్కరణచేస్తూ ప్రతి వారికి ఉత్తమ పౌరులుగా తయారు కావడానికి క్రమశిక్షణ కావాలన్నారు. అధ్యక్షత వహించిన శ్రీ చెరుకుమిల్లి భాస్కరరావుగారు ప్రస్తుతము దేశానికి పట్టిన పీడను తొలగించడానికి అత్యవసర పరిస్థితుల్లో ప్రతి వారు ఎల్లప్పుడు సంసిద్ధులై ఉండాలన్నారు. శ్రీ సి. జోగయ్యశాస్త్రిగారు స్వాతంత్ర్య దిన ప్రాశస్త్యాన్ని వివరించారు వందన సమర్పణ. జాతీయ గీతాలాపన అనంతరము పిల్లలకు మిఠాయిలు పంచబడ్డాయి.

నాలాబజారుమాధ్యమిక పాఠశాల

15-8-1965 ఆదివారము రోజున నాలాబజారు మాధ్యమిక పాఠశాల ఆవరణలో ఉదయము 8-0 గంటలకు శ్రీయుత యం. ఏ. అజీజ్‌ఖాన్ ప్రధానోపాధ్యాయులచే త్రివర్ణ పతాకము "జనగణమన మరియు వందేమాతరం" గేయములతో ఎగురవేయబడినది. తరువాత శ్రీ వి. డి. మల్లేశము, శ్రీ కె. నారాయణ స్వామి, శ్రీ డి. నరసింహారావు, శ్రీ సి. ఎస్. మోతీరావుగారలు పదునెనిమిదవ స్వాతంత్ర దినోత్సవము విషయములో మరియు విద్యార్థుల క్రమశిక్షణ మరియు మనపై చేయుచున్న చైనా, పాకిస్తాన్ దురాక్రమణ విషయములో ఉపన్యసించిరి. తదుపరి విద్యార్థులచే "దేశ రక్షణ" అనే నాటిక అభినయించబడినది. ఆ తరువాత విద్యార్థులకు మిఠాయిలుపంచబడినవి.

నవాబుపేట

నవాబుపేట గ్రామములో స్వాతంత్ర్య దినోత్సవము 15ఆగస్టు వేకువనే విద్యార్థి బృందము, ఉపాధ్యాయ, గ్రామ పౌరబృందముతో కలసి గ్రామములో ప్రభాత్‌ఫేరి జరుపబడగా జరుపబడినది. తరువాత హెచ్.యి.ఎస్.-నవాబుపేట ఆవరణములో జయజయధ్వనులతో గ్రామ సర్పంచ్ శ్రీ రంగారావుగారి అధ్యక్షతన జండావందనము జరిగెను. జండావందనమున గ్రామ పౌరులు అనేకమందిపాల్గొనిరి. జండావందనము తరువాత ప్రధానోపాధ్యాయులు ఉపన్యసించిరి. అటుతరువాత గ్రామంలోగల పశువైద్యశాలలో పశుశాలోహణము చేయబడెను పిదప పోస్టాఫీస్‌వద్ద పతాకము అధిష్ఠించబడినది. తరువాత గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద శ్రీ రంగారావుగారు సర్పంచ్ సమక్షములో పతాకమును ఎగురవేసి గంభీరమైన ఉపన్యాసము స్వాతంత్ర్యమును గురించి గ్రామ పంచయితీ అభివృద్ధిని గూర్చి పౌరుల బాధ్యతలను గూర్చి ఉపన్యసించిరి. తదుపరి బాలబాలికలకు మిఠాయి పంచాపెట్టబడెను. అక్కడి నుండి పోలీసు కానాలో పతాకము ఎక్కించి ఆరోగ్య కేంద్రమునకు జననముదాయము కదలి అక్కడ జండా వందనము జరుపబడెను. శ్రీ వి.ఎల్.డబ్ల్యు. గారు స్వాతంత్ర్య దిన సందర్భమున ఉపన్యసించుచు వ్యవసాయమునకు ఎరువులను పురస్కరించుకొని కొన్ని అంశములు తెలియజేసిరి. ఆరోగ్య కేంద్ర ఆవరణములో బిడి బాలబాలికల ఆటల పోటీలు జరిగెను. శ్రీ రంగారావు సర్పంచ్‌గారి అధ్యక్షతన బాలబాలికల ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టబడెను.

మహబూబ్‌నగర్

స్వాతంత్ర్య దినోత్సవము స్థానిక బాలా బాలల సంఘము జరిగినదే వైభవముగా జరుపబడినది. స్థానిక ప్రముఖ వ్యక్తి శ్రీ జి. టి. మిర్యాలగుప్త గారిచే పతాకావిష్కరణ జరిగినది. తరువాత బాలా నెహ్రూ భాయా చిత్రమునకు పుష్పాలతో అలంకరించి జ్యోతి వెలిగించిరి. బాలబాలికలు స్వాతంత్ర్య పరిరక్షణకు. ఐక్యతకుకృషి సల్పెదమని మరియు బాలా నెహ్రూ చూపిన ఆదర్శాలు ఆచరించెదమని ప్రతిన బూనిరి.

అధ్యక్షులు శ్రీ నందకుమార్, కార్యదర్శి ఎల్. అంజనేయులుగారి. పర్య

లార్డ్సుక్లబ్ ఛాంపియన్ షిప్స్

కాజిమ్‌అలీకి 3 బిరుదాలు

హైదరాబాదు, ఆగస్టు 17.

ఇక్కడ వై. యం. సి. ఏ. లో ముగిసిన లార్డ్సుక్లబ్ బహిరంగటేబిల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్స్‌లో పెయింట్ జార్జి పాఠశాల విద్యార్థి మీర్ కాజిమ్ అలీ అఖండ విజయం సాధించారు. ఆయనమొత్తం మూడు బిరుదాలను గెలుచుకున్నాడు.

పురుషుల సింగిల్స్ ఫయినల్స్‌లో ఆయన వి. వి. మోహనరావును 21-12, 21-11 21-15 స్కోరుతోఓడించి ప్రమేత్ సంద్ర దుబె ట్రాఫీని గెలుచుకున్నాడు.

పురుషుల డబుల్స్ ఫయినల్‌లో కాజిమ్‌అలీ పాకర్ హయాత్‌తో కలిసి ఆడి మోహనరావు హనుమంతరావు సోదరులను ఓడించాడు. స్కోరు:- 21-14,21-8,15-21,21-8.

మిక్స్‌డ్ డబుల్స్‌లో ఆయన యాస్మిన్‌తో కలిసి ఆడి పాకర్, తయాక్‌బాలపై విజయం సాధించాడు.

జూనియర్స్ సింగిల్స్‌ఫయినల్‌లో దిలీప్ రాజ్ సక్సేనా ఎస్. వి. ఆలోకును ఓడించి యస్. యాదవేంద్రసింగ్ ట్రాఫీని కైవసం చేసుకున్నాడు.

యాస్మిన్ మహిళల సింగిల్స్ బిరుదాన్ని కూడా గెలుచుకున్నది, ఈమె ఫయినల్సులో జ్యోతి జోషిని ఓడించింది.

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆంధ్ర సర్కిలు కార్యదర్శికోశాధికారి శ్రీ ఆర్. కె. తల్వార్ చివరి రోజు పోటీలకు అధ్యక్షత వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. లార్డ్సు క్లబు అధ్యక్షులు శ్రీ యస్. వై. సింగ్ నివేదిక సమర్పించారు. క్లబు కార్యదర్శి శ్రీ రామ్‌లాల్ వాఫే వందన సమర్పణ చేశారు.

శ్యామ్‌రావు హాకీ టోర్నమెంటు

హైదరాబాద్, ఆగస్టు 17

ఇక్కడ జరిగిన మేయర్ శ్యామ్‌రావు హాకీ టోర్నమెంటు క్వార్టర్ ఫయినల్ మ్యాచ్‌లో ఆంధ్ర వర్సిటీ వాలియా జట్టు ఐ. ఎ. ఎఫ్. జట్టును ఒకే ఒక గోల్ కిక్కేడాతో ఓడించింది.

విజేతలకు లభించిన ఒక గోల్ ఆట పూర్తి కావడానికి అయిదు నిమిషాలు ముందుగా ఔట్ సైడ్ లెఫ్టు గణేశ్ ద్వారా లభించింది. అంతకు ముందు వారికి అయిదు పార్టు కార్నర్లులభించినప్పటికీ ప్రయోజనం లేక పోయింది.

ఈ ఓటమిని నివారించడానికి ఐ. ఎ. ఎఫ్. కు చక్కని అవకాశం వున్నప్పటికీ రైట్ బ్యాక్ బాబూలాల్ పెనాల్టీ స్కోరును గోలుచేయడంలో విఫలుడు కావడంవల్ల అది సాధ్యపడలేదు.

బహిరంగ టేబిల్ టెన్నిస్ టోర్నమెంటు

హైదరాబాద్, ఆగస్టు 17

"ఇండియన్ ఎక్స్‌ప్రెస్" క్రీడా విలేకరి కీ. శే. డి- హెచ్. కేశవరావు సంస్మరణార్థం హైదరాబాద్‌లోని క్రీడా పాత్రికేయుల సంఘంవారు బహిరంగ టేబిల్ టెన్నిస్ టోర్నమెంటును ఏర్పాటు చేస్తున్నారు. సెప్టెంబరు మొదటి తేదీన ఇది ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా పురుషుల సింగిల్స్, డబుల్స్, జూనియర్స్ సింగిల్సు, డబుల్సు, మహిళల సింగిల్స్ డబుల్స్, వెటరన్ సింగిల్స్ మిక్స్‌డ్ డబుల్సు పోటీలు, జరుగుతాయి. పాత్రికేయుల కొరకు ప్రత్యేకంగాఒక పోటీని కూడా ఈ సందర్భంలో నిర్వహిస్తారు.

ఆంధ్రపుటుబాల్ జట్టుకు ఘనవిజయం

మద్రాసు, ఆగస్టు 16

ఇక్కడి జరిగిన మద్రాసు ఫుట్‌బాల్ సంఘం షీల్డు ఫుట్ బాలు టోర్నమెంటు మ్యాచ్‌లో ఆంధ్ర ఫుట్‌బాలు సంఘం జట్టుస్థానిక నేతాజీ స్పోర్ట్సు క్లబ్ జట్టుపై ఘనవిజయము సాధించి క్వార్టర్ ఫయినలుకు చేరుకున్నది- స్కోరు: 6-1. ఆట సగంలో ఉభయ జట్లు చెరి ఒక గోలుచేసి సమఉజ్జీగా వున్నాయి.

పశ్చిమ భారత టేబిల్ టెన్నిస్

బాలుర జాబితాలో పౌకతుకు అగ్రస్థానం

నాసిక్, ఆగస్టు 17

పశ్చిమ భారత టేబిల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఇక్కడ ప్రారంభమయ్యాయి.

బాలుర సింగిల్సుపోటీలో పాల్గొంటున్న ఆటగాళ్ళ జాబితాలో హైదరాబాదు ఆటగాడు పౌకతు హయాత్ పేరును ప్రప్రథమంగా పేర్కొన్నారు.

ఐ. ఎఫ్. ఏ షీల్డు టోర్నమెంటు

కలకత్తా, ఆగస్టు 16

ఇక్కడ జరుగనున్న ఐ. ఎఫ్. ఎ. షీల్డు టోర్నమెంటులో పాల్గొనడానికి ఈ సంవత్సరం 45 జట్లు దరఖాస్తు చేశాయి. వీటిలో 4 తప్ప మిగిలిన వాటినన్నింటినీ టోర్నమెంటు కమిటీ ఆమోదించినది. ఆమోదించబడిన జట్లలో 15 కలకత్తా మొదటి డివిజనులీగ్ జట్లు, 8 రెండవ డివిజనులీగ్ జట్లు, ఆరు జిల్లాజట్లుకాక బయటి ప్రాంతాలకు చెందిన జట్లు 17 వున్నాయి- వీటిలో హైదరాబాద్ ఎలెవన్ జట్టు కూడా ఒకటి.

ఎం. సి. సి. క్రిస్మస్ సారథ్యం

లండన్, ఆగస్టు 17

ఈ సంవత్సరం శీతాకాలములో ఆస్ట్రేలియా న్యూజీలాండ్‌లో పర్యటించనున్న ఎం. సి- సి. క్రికెట్ జట్టుకు మైక్ స్మిత్ సారథ్యం వహిస్తాడు.

స్మిత్ వయస్సు 32 సంవత్సరాలు వార్‌విక్‌షైర్ క్రికెట్ జట్టుకు ఈయన నాయకుడు. విదేశాలలో పర్యటించిన ఇంగ్లాండు క్రికెటు జట్టుకు యీయన మూడు పర్యాయాలు నాయకత్వం వహించాడు. 1963-64శీతాకాలంలో భారతదేశంలో పర్యటించిన ఇంగ్లాండు జట్టుకు ఈయనే కెప్టెన్‌గా వున్నాడు.

గతసంవత్సరం సెస్టు పోటీలో దక్షిణాఫ్రికా జట్టును ఓడించిన ఎం. సి. సి. జట్టుకు ఈయన నాయకుడుగా వ్యవహరించాడు.



హైదరాబాద్-ఎ

గురువారం ఆగస్టు 19

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, (విజయవాడనుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రాంజలి (విజయవాడనుండి రిలే), 7-30 బి రాజలక్ష్మి 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 విజయవాడ వలె, 9-00ప్రసార సమాప్తి.

11-45 మాధ్యమిక పాఠశాలలకు 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 స్త్రీలకు (ఉర్దూ), 1-30 చిత్రసీమ 1-50 తె-వా, 2-00 సుగంధగీత: ఇరా విగం 2-10 ఉ-వా, 2-20 అంజనీబాయ్ లోలేకర్ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 గ్రామలక్ష్మి 6-00 పద్యపఠనం 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుతాంశము, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 విశేషాలు, ధరలు, వాతావరణము 7-30 చతురంగం (విజయవాడనుండి రిలే), 7-45 ప్రకటింపబడును 8-30 రేడియో న్యూస్‌రీల్ 8-45 నిశారి, వయొలిన్: నిలయ విద్వాంసులు 8-50 పార్లమెంటులో నేడు 8-55 వస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 రుక్మిణి కల్యాణం సంగీత నాటిక, (విజయవాడనుండి రిలే),10-30 అం-వా,10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (8365 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలే 9-00 ప్రసార సమాప్తి.

11-45 హైదరాబాదుఎవలె, 12-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 1-00 బి. రాజలక్ష్మి 1-30 హైదరాబాదు ఎ వలె, 2-10 బి. రాజలక్ష్మి 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాద్ ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 8-30 వీణ: నిలయ విద్వాంసుడు 8-50 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఢిల్లీనుండి రిలే, 9-30 హైదరాబాదు ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి. 7-00 తె-వా,7-15 ప్రాంజలి, 7-30 సంగీత శిక్షణ. 7-45 కొమ్మూర్ పేక్ సిలార్ సాహెబ్: నాదస్వరం 8-00 అం-వా, 8-15 హిం-వా. 8-30 హేమతయ్య పదాలు 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-05 గానసుధ 12-15 వార్తలు-వ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదు నుండి రిలే). 1-00 జంధ్యాల సత్యనారాయణమూర్తి 1-30 లలిత సంగీతం 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 గ్రామలక్ష్మి (హైదరాబాదు నుండి రిలే), 5-50 బాలవిహార్ (హైదరాబాదునుండి రిలే),6-00 పద్యపఠనము, (హైదరాబాదునుండి రిలే), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుతాంశము, 6-30 వ్యావసాయిక విషయాలు (హైదరాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 విశేషాలు, (హైదరాబాదునుండి రిలే, 7-30 చతురంగం (రూపకం) 7-45 ఫిల్మ్ సంగీతం, 8-00 జంధ్యాల సత్యనారాయణమూర్తి 8-30 ఢిల్లీనుండి రిలే 8-45 వాద్య బృందం 8-55 వస్తుతాంశము, 9-00 అం-వా, 9-25 విరామసంగీతం, 9-30 రుక్మిణి కల్యాణం రచన: మేలాట్టూరు వెంకటరామశాస్త్రి సాంప్రదాయ సంగీతం: బాలు భాగవతర్ సమర్పణ: పోలేటి వెంకటేశ్వర్లు రేడియో అనుసరణ: ఎస్. వి. హెచ్. కృష్ణమూర్తి గారు 10.30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

మెరిట్ విద్యార్థి వేతనములకు సెలక్షన్

పబ్లిక్ సర్వీస్ కమిషనుకు అప్పగించండిందని ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 17

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో శ్రీ విశ్వేశ్వరయ్య అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్ర మెరిట్ విద్యార్థి వేతనములకు అర్హులగు అభ్యర్థులను ఎన్నుకొనునని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారికి అప్పగింపబడ్డదని తెలియజరిచారు

రాష్ట్రములోని వివిధ విశ్వవిద్యాలయముల విద్యార్థులు పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు జరుపు పరీక్షకు కూర్చోవలెనని ఈ సంస్థ ఇంగ్లీషు, ఆధునిక భాష (తెలుగు, ఉర్దూ, హిందీ, అరబము, కన్నడ, మరాఠి సాధారణ విజ్ఞానములో పోటీ పరీక్షలు జరుపునని పి. యు. సి. తదుపరి కోర్సులకు చదువు వారికి పి. యు. సి. స్థాయిలో పరీక్ష జరుపబడునని వెల్లడి చేశారు.

మరల పి. యస్. సి. పరీక్షకు కూర్చొనుట అనగా విద్యార్థులకు అననుకూలము కలుగజేసినట్లగునని అడిగిన మరి యొక ప్రశ్నకు ముఖ్యమంత్రి ఈ విద్యావేతనములిచ్చుటకు అభ్యర్థులను పోటీ పరీక్షల ఫలితములను ఆధారము చేసి ఎన్నుకొందురు కాని పేరు కొంత అననుకూలమునకు గురి కావలసిందేనని జవాబిచ్చారు.

ఈ పద్ధతిని నిలుపుదల చేయు విషయమై ప్రభుత్వము వారేమైనా ఆలోచించెదరా అన్న మరియొక ప్రశ్నకు జవాబిస్తూ, దాని విషయమై ఎవరైనా ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేసికొన్నచో ఆలోచింప వచ్చునని, కాని ఈ విధానము అమలులోనికి వచ్చిన ఈ రెండు సంవత్సరాలుగా పోటీ పరీక్షలు జరుపబడలేదని, కారణం నియమింపబడిన విద్యార్థి వేతనముల కంటే వాటికొరకై దరఖాస్తు పెట్టుకొనిన అభ్యర్థుల సంఖ్య తక్కువగా యున్నందున అని ముఖ్యమంత్రి వ్యక్తపరిచారు.

శ్రీ గోవిందరావు వేసిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు జవాబుగా ఇటీవల ప్రభుత్వ నిబంధికి మంజూరు చేసిన శాశ్వతాలిక కరువు భత్యం పొందుచున్న రాష్ట్రములోని స్థానిక సంస్థలలో పని చేయు వర్కు చార్జిడ్ సిబ్బందికి, కంటిజెన్సీల నుండి వేతనములు పొందు సిబ్బందికి కూడా అన్వయిస్తుందో లేదో ముఖ్యమంత్రి తెలియ జేశారు.

5వ ఉక్కు కర్మాగారమును విశాఖ పట్నం నందు నిర్మించు విషయమై ఆంగ్లో-అమెరికన్ నిపుణుల బృందం విదేశీక రాష్ట్ర ప్రభుత్వమునకు ఇంకనూ అందలేదని మరియొక ప్రశ్నకు జవాబుగా ముఖ్య మంత్రి చెప్పారు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ కార్మిక సమాచార శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నైజామ్ ఎస్టేట్ (సర్ ఫెఖాస్) సిబ్బంది తరఫున ఒక విజ్ఞాపన పత్రము ప్రభుత్వమునకు అందిందని దాని విషయమై ఆలోచింపబడుతున్నదని జవాబిచ్చారు.

.....

రాష్ట్రములో బియ్యపు నిల్వలు

శాసనమండలిలో వ్యవసాయ మంత్రి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 17

శాసన మండలిలో నిన్నటి దినము ప్రశ్నోత్తర సమయములో బియ్యపు నిల్వల విషయము చాల ప్రముఖ విషయముగా పరిణమించింది.

శ్రీ ఐ. సదాశివన్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎ. జలరామిరెడ్డి 1965 మార్చి వరకు 8,14,048 టన్నుల బియ్యము సేకరింపబడ్డాయని తెలియజేశారు. అఖిల భారత ఆహార సంస్థవారు వారి ఆధ్వర్యాన బియ్యపు మిల్లులను నెలకొల్పు విషయమై ఇంకను ఏలాంటి నిర్ణయమునకు రాలేదనికూడ తెలియజేశారు.

శ్రీ కూర్మాచార్యులు వేసిన మరియొక ప్రశ్నకు జవాబిస్తూ బియ్యము రవాణా చేయుటలో వ్యాగన్‌ల సదుపాయములేక బియ్యమేమీ కెడిపోలేదని మంత్రి చెప్పారు.

కేంద్రప్రభుత్వము తరఫున 1964-1965 సంవత్సరములో ఈ రాష్ట్రము నుండి 7 లక్షల టన్నుల బియ్యము ఇతర రాష్ట్రములకు రవాణా చేయుటకు ఈరాష్ట్ర ప్రభుత్వము ఒప్పుకొన్నది. బియ్యమునకు ఇబ్బందికలుగు చెలలలో సరఫరాకుగాను రాష్ట్రప్రభుత్వము 1,08,901టన్నుల బియ్యాన్ని అదనపు నిల్వ కింద సేకరించి పెట్టిందని కూడా మంత్రి తెలియపరిచారు.

రైతులందరూ వారివద్ద నుండు బియ్యపు నిల్వలను ప్రభుత్వము వారికి తెలుపవలెనని ఉత్తరువు విచ్చారని కూడా మంత్రి చెప్పారు.

ఈ ఉత్తరువు ప్రకారము ఎవరివద్ద నైతే 40 క్వింటల్సు అంతకంటె అదనముగా వడ్లుగాని 25 క్వింటల్సు అంతకంటె అదనముగా బియ్యపు నిల్వలున్నవారే వారి నిల్వలను ప్రభుత్వం వారు తెలుపుకోవలెను.

ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల బిల్లుకు సవరణలు

ప్రాంతీయ సంఘంనివేదిక అసెంబ్లికి సమర్పణ

హైదరాబాద్, ఆగస్టు 17

రాష్ట్రశాసన సభలో ఆంధ్రప్రదేశు ప్రాంతీయ సంఘం చైర్మన్ శ్రీ టి. హయగ్రీవాచారి ఆంధ్రప్రదేశు 1965 సంవత్సరపు నీటి పారుదల సవరణ బిల్లు (నీటివనరుల నిర్మాణ సంరక్షణలు పై ప్రాంతీయ సంఘం నివేదికను సమర్పించారు.

ఈ బిల్లును శాసన సభ ఈ నెల 11 తేదీన ఆంధ్రప్రదేశు ప్రాంతీయ సంఘం వారికి వారి అభిప్రాయము కొరకు పంపారు.

ఈ నెల 12, 13 తారీఖులలో ఈ సంఘంవారు ఈ బిల్లును దీనిపై ప్రభుత్వపు సవరణలను శ్రీ టి. రంగారెడ్డి గారి సవరణను గూర్చి చర్చించారు.

చర్చ సందర్భంలో ఈ సంఘపు సభ్యులనేకులు ఆర్టు 5వ సెక్షనులోని 1వ సబ్ సెక్షను ప్రకారము దీనిని ఆంధ్రప్రదేశుగజెట్టులో ప్రచురించడమే కాక రివిన్యూ డివిజనల్ ఆఫీసరు తీర్మానమును కూడా దానికి సంబంధించిన రైతులకు పంపునట్లు అనుకూలమును ఈ బిల్లులో కలుగజేసిన బాగుండునని అభిప్రాయపడ్డారు.

పి. డబ్ల్యు. డి. శాఖమంత్రి ఈ ఆర్టు కింద చేయురూల్సులో సభ్యులు సూచించిన అనుకూలమును కలుగజేస్తామని హామీ ఇచ్చారు.

ఈ బిల్లును ప్రభుత్వము వారి సవరణలతో శ్రీ టి. రంగారెడ్డి సవరణతో సంఘము వారు ఆమోదించారు.

శ్రీ రామచంద్రరావు దేశపాండే ప్రతికూల అభిప్రాయమును సమావేశ నివేదికలో నమోదు పరిచారు.

.....

ఎగుమతులకు సమాచారం

వారం వారం ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 17

పారిశ్రామిక వేత్తలకూ వాణిజ్య వేత్తలకూ ఎగుమతులకు సంబంధించిన సమాచారం సకాలంలో అందచేయడానికి గాను కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ శాఖాలుకు వాణిజ్య ప్రచార వ్యవహారాల డైరెక్టరు కార్యాలయం కొత్తగా వారం వారం ఒక ప్రకటన చేస్తున్నది, విదేశీ ప్రభుత్వాలు జారీ చేసే పెండరు నోటీసులు ఎగుమతులకు గల అవకాశాలు. వాణిజ్యానికి సంబంధించిన నియమ నిబంధనలు మొదలైన అంశాలను గురించి ఈ ప్రకటనలో వివరించడం జరుగుతున్నది. ప్రతి గురువారం ఈ ప్రకటన వెలువడుతుంది, ప్రకటన ప్రతులు వెంటనే ఎగుమతిదారులకూ వాణిజ్యవేత్తలకూ పంపడం జరుగుతుంది. విడిప్రతి ఖరీదు 50 నయాపైసలు సాలు చందా రూ 25 మాత్రమే

.....

శాసనమండలి ఆమోదించిన బిల్లులు

హైదరాబాదు ఆగస్టు. 17

రాష్ట్ర శాసనసభ వారిచే తీర్మానింపబడిన ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతము)రైతులు కౌలుదారుల రక్షణ సవరణబిల్లు ఆంధ్రప్రదేశు విక్రయపు పన్ను సవరణబిల్లు ఆంధ్రప్రదేశు (ఆంధ్రప్రాంతము) మద్యపాన నిషేధ సవరణబిల్లును రాష్ట్ర శాసన మండలి నిన్నటిదినము ఆమోదించినది.

మొదటిరెండు బిల్లులు రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి గారిచే ఆఖరు బిల్లు రాష్ట్రమద్యపాన నిషేధ శాఖామంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావుగారిచే శాసనమండలిలో ప్రతిపాదింప బడ్డవి.

7వేల టెలివిజన్ సెట్లు దిగుమతి

ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని శ్రీ పట్టాభిరామన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 17

ఈనెల 15నుండి ఆలిండియా రేడియో ఆడిటోరియంలో టెలివిజన్ స్టుడియో పనిచేయ ప్రారంభించినదని ఈస్టూడియోకై జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ నుండి కొంత సామగ్రి కానుకగా లభించినదని నేడు రాజ్యసభలో సమాచారశాఖ ఉపమంత్రి పి. ఆర్. పట్టాభిరామన్ తెలిపారు.

టెలివిజన్ స్టూడియో రు. 8 లక్షల విదేశీమారక ద్రవ్యం ఖరీదు చేసే యంత్రసామగ్రి ఈవరకే సేకరించబడింది.

మనదేశానికి వెయిం టెలివిజన్ సెట్లు దిగుమతి చేసుకొనబడినాయి. మరో 2028సెట్ల దిగుమతి చేసేందుకు లైసెన్సులు ఇవ్వడమైంది. వర్తమాన సంవత్సరంలో 7వేల టెలివిజన్ సెట్లు దిగుమతి చేయాలని ప్రభుత్వం పంపిణీ చేసింది. ప్రతి టెలివిజన్ సెట్టు ఖరీదు రు. 800నుండి రు. 12వందల వరకు ఉండవచ్చని శ్రీ పట్టాభిరామన్ సూచించారు. రూపాయి చెల్లింపు పద్ధతినే టెలివిజన్ సెట్ల దిగుమతిఏర్పాట్లు చేయబడుతున్నాయి.

బాకీలు చెల్లించని ఐక్యరాజ్యసమితి సభ్యుల ఓటింగు హక్కు

రద్దుచేయించే ప్రయత్నాన్ని విరమించుకున్నట్లు అమెరికా ప్రకటన

న్యూయార్కు, ఆగస్టు 17

ఐక్యరాజ్యసమితికి చెల్లించవలసిన బాకీలను ఇంతవరకూ చెల్లించనందున ఐక్యరాజ్యసమితి నియమావళిలోని పందొమ్మిదవ సూత్రం ప్రకారం జనరల్ అసెంబ్లీలో ఓటు చేయనీయకుండా, సోవియట్, ఫ్రాన్సుమున్నగు దేశాలను అడ్డగించే యత్నాన్ని అమెరికా విరమించుకొన్నది. గత రెండేండ్లుగా అమెరికా ఈవిషయముపై వివాదాన్ని కొనసాగిస్తున్నది.

ఐక్యరాజ్యసమితి ప్రత్యేక కమిటీ సమావేశంలో అమెరికా ప్రతినిధి ఆర్థర్-జె-గోల్డు బెర్గు ఈనిర్ణయాన్ని ప్రకటించారు.

15వ సంయుక్త వారం

గౌరి ప్రొడక్షన్స్:

ఆకాశరామన్న

కా॥ కాంతారావు, రాజశ్రీ, రాజనాల, ఎల్. విజయలక్ష్మి, మీనాకుమారి.

విజయలక్ష్మి-మీర్‌పేట

రాహుత్-ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30

సెలెక్టు-బోలారం

ఆటలు: 3-00, 6-00, 9-30

మరియు

కృష్ణటాకీస్ సూర్యాపేట — వెంకటలక్ష్మి ఖమ్మంమెట్

-పూర్ణాపిక్చర్స్ రిలీజ్

3వ వారం

మీనాక్షి ప్రెజెంట్స్:

బేఖబర్

(వయోజనులకు మాత్రమే)

కా॥ దారాసింగ్, సయీదాఖాన్, సైలేష్, అన్వర్, మధుమతి.

దర్శకత్వం: నానాభాయ్‌భట్

సంగీతం: యస్. మహిందర్

రాయల్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

నేటి రాత్రి

విజయశ్రీ పిక్చర్స్ సమర్పించు

జాయ్ ఫిల్మ్స్ వారి:

భీమప్రతిజ్ఞ

(తెలుగు)

దర్శకత్వం: పాటలు, మాటలు

చంద్రకాంత్ అనిశెట్టి

మనోహర్-సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30

—మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్

నేడే చూడండి

అజరామరమైన

యాదే

నిర్మాత, దర్శకత్వం, కథనం: సునీల్ దత్

ఆశోక్ అజంతా

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30 9-30

అదనపు ఆకర్షణ:

"ఫిల్మ్‌ఆర్టిస్టు ఫెస్టివల్ 1965"

అగ్రతారలు తొలి ఒకచోటసమావేశమై స్వయంగా తమగానం వినిపించిన ఈ అపూర్వ సన్నివేశాన్ని తొలిసారిగా మాని ఆనందించండి

6వ సంయుక్త వారం

ఎ. పి. సిప్పీ ఫిల్మ్స్:

మేరెసనమ్

(కలర్)

దర్శకత్వం: అమర్ కుమార్ సంగీతం: ఓ.పి.నయ్యర్

కా॥ ఆషాపారేఖ్, విశ్వజిత్, ప్రాణ్, రాజేంద్రనాథ్ ధుమల్, అనంతదేవ్, నజీర్ హుసేన్, దేవ్ కిషన్, ముమ్తాజ్.

లిబర్టీ ప్రకాష్

బషీర్‌బాగ్, హైదరాబాద్ మంగళ్‌హాట్, హైదరాబాద్

నటరాజ్-సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-45

ఉ॥ 10-00 నుండి 1-00 గం॥ మరియు ఆటలసమయాలలో అడ్వాన్సు బుకింగ్

—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి



కిరణ్-హైదరాబాద్

ఆటలు: 6-30, 9-30

నేటినుండి గురువారం వరకు

ఉ॥ 11-0 గం.

ప్రత్యేక ఆటలు:

చిట్టితమ్ముడు

(తెలుగు)

మినర్వా-సికింద్రాబాద్

రేట్లు: 40 పై. 80 పై రు. 1-20, రు. 1-60,

8వ జయప్రదమైన సంయుక్త వారం

పద్మనాభం సమర్పించు రేఖా మురళీ ఆర్ట్స్:

దేవత

(తెలుగు)

కా॥ ఎన్. టి. రామారావు సావిత్రి, పద్మశ్రీ వాణిశ్రీ, నిర్మల, పద్మనాభం, గీతాంజలి, మాస్టర్ మురళి (ఝాన్సి ది డాగ్), వంగర.

సాగర్ హైదరాబాద్ — అంజలి సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9:0

—హాసి రిలీజ్

12వ మహత్తరమైన (సోలో) వారం!

జగపతి పిక్చర్స్

అంతస్తులు

పద్మనాభం, రమాప్రభ, బొడపాటి రామారావు, నిర్మల, రాజేంద్రప్రసాద్

బసంత్-హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—వాణి రిలీజ్

1964లో నిర్మించిన తమ ఉత్తమ సాంఘిక చిత్రాలకై రాష్ట్రానంది బహుమతిని స్వీకరించిన సంస్థ ఈ యేడు సమర్పించిన మహోన్నత ఉజ్జ్వల పౌరాణిక చిత్రరాజం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

వీరాభిమన్యు

నిర్మాత: సుందర్‌లాల్ నహతా-దూండి

దర్శకత్వం: వి. మధుసూదనరావు

సంగీతం: కె. వి. మహాదేవన్

కా॥ ఎన్. టి. రామారావు, శోభన్‌బాబు, కాంచన, జి. వరలక్ష్మి, పద్మనాభం, గీతాంజలి, ఎస్. వరలక్ష్మి.



ప్రభాత్-హైదరాబాద్ — కమల్-హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 5-45, 9-30

ప్యారడైజ్-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-45

అన్ని థియేటర్లలో ఆటల సమయాల్లో అడ్వాన్సుబుకింగ్

మరియు రాజరాజేశ్వరి-వరంగల్ — రమేశ్-నిజామాబాద్

లేఖాపత్రిక

మెరిటు స్కాలర్ షిపు రెన్యూవల్

అయ్యా!

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ మెరిటు స్కాలరుషిప్ రెన్యూవల్ పరీక్ష ఫలితాలు విడుదలయి నెల రోజులు దాటినా ఇంకా ఆ ఫలితాలు ప్రకటించలేదు. ఈ ఫలితాలు ప్రకటించి, కళాశాలలకు పంపి, కళాశాలలు నిర్ణయించిన పాఠ్యభాగములను పూర్తి చేయకపోవుట మొదలగు పలు కారణములవలన విద్యార్థులు ఈ నిర్ణయించిన ఫీజు కట్టి పరీక్షలు వ్రాయకపోయినట్లయితే వారికి మార్కులను సంపాదించలేకపోయిరి. అట్టి వారికి ఈ స్కాలరుషిప్‌ను రెన్యూవలేయకుండుట విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పలు కష్టములను కలిగించగలవు. విద్యార్థులు యీ ఆర్థిక సహాయంలేకపోతే చదువును కొనసాగించలేరు. కావున ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ వారు ఈ ఫలితాలు మార్కులను సడలించి, విద్యార్థులకు యీ స్కాలర్ షిపును ఒసంగుట కొనసాగించవలెనని కోరుచున్నాను.

ఇట్లు

ఒక బాధితుడు

(వి. వి. ఆనంతన్)

సెంట్రల్ రైల్వే టెండరు నోటీసు

దిగువ సుచాహరించిన పనికి 25-8-1965 మ॥ 18-0 గం. వరకు నిర్ణీత ఫారములో వర్సంచేజీ పద్ధతులపైన టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	అంచనా మొత్తం	సెక్యూరిటీ డిపాజిట్ రు.	ధరావతు డిపాజిట్ రు.	పైకం రు.
మౌలాలి స్యూటాన్ షిప్ యార్డు పని కి సంబంధించియున్న టాక్, రోడ్, డ్యూటిబాంక్, గేట్‌లాడ్జి, గేట్ల గురించి.	87,000/-	435/-	1,740/-	2,175/-

పని ప్రారంభించుటకు ఉత్తర్వులు తీసుకొన్న తేదీనుండి 6 మాసముల లోపు పనిపూర్తి చేయవలెను.

ఇతర వివరములు టెండర్ ఫారం రు. 2/- (రెండు రూపాయలు) చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండర్ నోటీస్ నెం. 20

కేసు నెం. SE5/488(1)/65/CED

ప్లాంట్స్ అండ్ మెషినరీ సప్లయి రిజిస్టర్డు సంస్థలు మరియు కంపెనీలనుండి విడికవర్లలో సీల్డుటెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎపిఎస్‌ఆర్‌టిసి, ముషీరాబాద్ హైదరాబాద్-20 చే కోరబడుచున్నవి. టెండర్లు పైకారి కార్యాలయములో 10-9-1965 సా॥ 3-00 గంటల వరకు తీసుకోబడును. మరియు అట్టివి అదేరోజు సా॥ 3-30కు తెరువబడును.

వ. సం.	ప్లాంట్ & మెషినరీ పేరు	నెంబర్లు	చెల్లించవలసిన ధరావతుపైకం
1.	కాంక్రీట్ మిక్సర్స్	8	రు. 600/-
2.	పాన్ మిక్సర్స్	8	రు. 525/-
3.	వైబ్రేటర్స్ :		
	(ఎ) నీడిల్ టైప్	8	రు. 525/-
	(బి) పాన్ టైప్	8	
4.	జేస్ & టాలీతో పోర్టబుల్ డైరెక్టు కర్ఫుడు డీసెల్ ఇంజన్ ప్రెవెన్ పంపు సెట్.	8	రు. 800/-

పై అంశములకు టెండర్ షెడ్యూల్స్ 25-8-1965 నుండి సప్లయి చేయబడును. ప్రతి టెండర్ షెడ్యూల్ ఖరీదు రు. 5-10 పై. చెల్లించి సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎపిఎస్‌ఆర్‌టిసి, ముషీరాబాద్ హైదరాబాద్ నుండి పనిరోజులలో పొందవచ్చును. ప్లాంట్ అండ్ మెషినరీ సప్లయి గడువు టెండర్ అంగీకరించిన తేదీనుండి 2 మాసములలోపు గలదు.

ధరావతుపైకం చెల్లించకుండా పంపే టెండర్లు నిరాకరించబడును. ధరావతుపైకం వగదు లేక చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, ఎపిఎస్‌ఆర్‌టిసి ముషీరాబాద్, హైదరాబాద్-20 అడ్రసు బ్యాంక్ డ్రాఫ్టుపంపవలెను. చెక్కులు అంగీకరించబడవు.

హైదరాబాద్-20
తేది: 9-8-1965

ఎస్. గోపాలన్
సూపరింటెండింగ్ ఇంజనీర్

రేపు సా॥ 2-30 నుండి విడుదల

రాజలక్ష్మి ప్రొడక్షన్స్

బందిపోటు

నిర్మాత: సుందర్‌లాల్ నహాటా-దూండి

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రాజనాల, రమణారెడ్డి, గుమ్మడి, రేలంగి, గిరిజ, ఇ. వి. సరోజాదేవి.

అలంకార్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

20-8-65 శుక్రవారం మ॥ 12-30 కు గొప్ప విడుదల

బొంబాయి, ఢిల్లీ, పంజాబ్‌లలో ఘనవిజయాన్ని సాధించిన చిత్రం.

గంగా చిత్రా సమర్పించు:

చాంద్ ఔర్ సూరజ్

తా॥ అశోక్ కుమార్, ధర్మేంద్ర, నిరూపరాయ్, తనూజ, ధుమల్, సజ్జన్, అనిత సేన్, జానీవిస్కీ, మధుమతి, తరుణ్ బోస్.

నిర్మాత, దర్శకుడు: దులాల్ గుహ
సంగీతం: సలీల్ చౌధరి

రాయల్ హైదరాబాద్
మినర్వా సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

అప్సర-బారంగాబాద్

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

Edited Printed and published by N. Narothm R eddy M. A. for the Golkonda Publications Golkonda Printing Press, Hyderabad (A.)

ఇండో పాక్ విదేశాంగమంత్రుల సమావేశం రద్దుకై డిమాండు

పాక్ కేంద్రాలపై దాడి చేయాలని పార్లమెంటులో ప్రతిపక్షాల అభిలాష ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 17

కాశ్మీరు యుద్ధ విరమణరేఖ వెంబడి కార్గిల్ రంగంలో గల రెండు కేంద్రాలలో పాకిస్తానీ ఆక్రమణను తొలగించి భారత రక్షణదళాలు నిన్న పునః స్వాధీనం కావించుకున్నాయి.

సమితి పరిశీలకులు ఉన్నారని కూడా లెక్కచేయకుండా పాక్ దళాలు 10 దినాల క్రితం సాయుధ దుండగీండ్రను పంపిచడంతోపాటు ఈ కార్గిల్ రంగంలోని శిఖరాలమీద కూడా దాడి ప్రారంభించాయి. ఇంతే కాక శ్రీనగరు-లెహ్-రోడ్‌ను ఆక్రమించి రాకపోకలు బందుచేయాలని పాక్ దళాలు ప్రయత్నించాయి పైపెచ్చు ఈ రోడ్ అవరోధింపబడినట్లు పాక్ రేడియో రెండుదినాలుగా ప్రచారము చేసుకొంటున్నది కూడా.

కార్గిల్ రంగంలో గల దిగువ శిఖరం పైన నిన్న సాయంకాలం 18020మంది పాకిస్తానీ సైనికులు పూర్తి ప్రయత్నాలతో దాడిచేశారు. వారిని మన దళాలు తరిమికొట్టాయి. ముందు జాగ్రత్తగా నిన్నఉదయం మనదళాలు జూన్ 80న తాము ఖాళీచేసిన రెండు కేంద్రాల్ని పునరాక్రమించి పాక్ సేనల్ని వెనకకు తరిమివేశాయి.

నిమ్మో-చౌధరీ సమావేశం

భారత సరఫరాసేనాని జనరల్ కె. యస్. చౌధరీ నిన్నఉదయం శ్రీనగర్ చేరారు. వెంటనే ఆయన సమితిసైనిక పరిశీలనాధికారి జనరలు నిమ్మోను కలిసి పాకిస్తానీ దుండగుల ఆకృత్యాలు వారి విధానాలు వివరించితెలిపారు. ఆదుండగులు వాడిన ఆయుధాల్ని కూడా ఆయనకు చూపించారు. జనరలు చౌధరీ కాశ్మీర్ గవర్నరును, ముఖ్యమంత్రిని ఇతర ప్రధాన సైనికాధికారుల్ని కూడా కలిసి చర్చించారు.

పార్లమెంట్‌లో తీవ్రచర్చ

పార్లమెంటువర్గాల సమావేశం నిన్న అతిత్వరితగతిన మధ్య సమావేశం ప్రారంభించింది ప్రతిపక్షాల వారంతా కచ్ ఒప్పందం రద్దుకావాలనీ కాశ్మీర్ యుద్ధవిరమణరేఖ వెంబడిగల పాక్ కేంద్రాలమీద మన దళాలు దాగి అరపాలనీ డిమాండు చేశారు. ప్రతి పక్షాలన్నీకలిసి నిన్న ప్రధాని శ్రీశాస్త్రి ప్రభుత్వంపై మూడవసారి తెచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని చర్చించడానికి ఆగస్టు 28 వ తేదీని సభాపతి నిర్ణయించారు. పార్లమెంటు భవనము ముందు జనసమూహం ఆందోళనపరంటీర్లు కచ్ ఒప్పందం వ్యతిరేక ప్రదర్శనలు సాగించారు.

లోకసభ రాజ్యసభల్లో ప్రధాని శ్రీ శాస్త్రి, రక్షణమంత్రి శ్రీ చ్యవన్‌లు ప్రకటనచేస్తూ కాశ్మీరు పాంతమంతా మన దళాల చేతులలోనే భద్రంగా ఉందని హామీ ఇచ్చారు. కచ్ ఒప్పందాన్ని ఇరువురూ గట్టిగా సమర్థించారు. కాశ్మీరులో పాకిస్తాన్ చేస్తున్న అకృత్యాలవల్ల కచ్ ఒప్పందము బూడిదపోసిన పన్నీరయినందునభారత ప్రభుత్వం దాన్ని మన్నించనక్కర లేదని ప్రతిపక్షాల వారన్నారు. ఇండో పాకు విదేశాంగమంత్రుల సమావేశం కూడా 20వ తేదీన జరుగనక్కరలేదనీ అది రద్దుపరచబడాలనీ రాజ్యసభలో ప్రతిపక్షాలవారు కోరారు. దీనిపై రాజ్యసభ ఆగస్టు 19న చర్చిస్తుంది.

లోకసభలో కచ్ ఒప్పందం చర్చ రేపు కూడా కొనసాగుతుంది.

విదేశాంగమంత్రుల సమావేశాన్ని గురించిన ప్రశ్నకు శ్రీశాస్త్రి జవాబిస్తూ రెండు మూడు దినాలు చూసి ఆలోచిద్దామన్నారు.

పోర్చుగల్‌తో బ్రజవిల్ కాంగో దౌత్య సంబంధాల రద్దు

బ్రజవిల్, ఆగస్టు 17

కాంగో (బ్రజవిల్) ప్రభుత్వము తాము పోర్చుగల్‌తో దౌత్యసంబంధాలను తెగతెంపులు చేసుకొన్నట్లు అధికారరీత్య ప్రకటించింది.

పోర్చుగీసు ప్రభుత్వం ఐక్యరాజ్య సమితి ఛార్టరును మానవుల హక్కుల ప్రకటనను గౌరవించటం లేదనే కారణముతో తాము ఇందుకు పూనుకొన్నట్లు ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

తమ దేశముమీదుగా పోర్చుగీసు విమానాలను ఎగరనీయమని, తమ దేశపు రేవులను వారు వాడుకొనవీలులేదని ఆ దేశపు సరుకుల దిగుమతిని,అమ్మకాన్నిని నిషేధించామనికూడా ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ప్రాంతీయ భాషలు అభివృద్ధిచెందితే జాతీయ భాష అభివృద్ధి చెందుతుంది

రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 17

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర ప్రాంగణంలో గత ఫిబ్రవరిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రమాణపత్ర వితరణము, బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఓరియంటల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వంశీధరణి విద్యామార్తాండగారి అధ్యక్షతన జరిగింది. హైదరాబాదు హిందీ ప్రేమీ మండలి కార్యదర్శి శ్రీ సంబెపూడి సత్యనారాయణ నివేదిక సమర్పించిరి.

శ్రీ వంశీధరణి తమఅధ్యక్షోపన్యాసంలో "మనకు స్వాతంత్ర్యం లభించి 18 సంవత్సరాలైనా మన ముమన భాషలను నిర్లక్ష్యముగా చూడడము ఏర్పడవలసిన విషయమంటూ, జాతీయ దృష్టితో మనము ఇంకా ఒక భారతీయ భాషను రాజభాషగా చేసుకోలేకపోవడం శోచనీయమైన విషయమన్నారు.

ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ శాఖామాత్యులు శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారుఉపన్యసిస్తూ "భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేసుకొన్నట్లుగనే ఆయా రాష్ట్రాల్లో ఆయా ప్రాంతీయ భాషలకు సముచిత స్థానం లభించినతో జాతీయ భాషగా హిందీ చాసంకటదే రూపొందగలుగుతుంది. అనలుభాషా వివాదం పేరుతో యీ మధ్య జరిగిన అల్లరులు నిజానికి భాషకు సంబంధించినవి కావు అన్నారు. తదుపరి దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి పరీక్షలలో ఉత్తీర్ణులైనవిద్యార్థులకు ప్రమాణపత్రములు, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణులైనవారికి బహుమతులు ఒసంగిరి.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ-ఆంధ్ర కార్యదర్శి శ్రీ కా. రా. శాస్త్రి గారు పాడిగారు మాట్లాడుతూ "ఇలాంటి సభలు, సమ్మేళనములు జరుగుతుండడంవలన హిందీ ప్రచారానికి ఎంతో దోహదంకాగలదని" అన్నారు. ఈకార్యక్రమాన్ని ఉత్సాహంగానడిపి పందుకుఅందరకూ ధన్యవాదములు సంగిరి

పాకిస్తాన్ రైఫిల్ సైనికుని మృతి

షిల్లాంగ్, ఆగస్టు 17

అస్సాం తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని లాతికిల్లావద్ద నేటిఉదయం భారత సరిహద్దు దళాలు జరిపిన ఎదురు కాల్పులలో ఒక తూర్పు పాకిస్తాన్ రైఫిల్ సైనికుడు మరణించాడు.

భారత సైనికులవైపు ఎట్టినష్టం కలుగలేదు. కాల్పులు నేటి ఉదయం నుండే ప్రారంభమైనవి.

జంటనగరాలలో మోటారుటాక్సిడ్రైవర్ల సహకార సంఘం

హైదరాబాద్, ఆగస్టు 17

సహకార శాఖామంత్రి శ్రీ టి. రామస్వామి స్వాతంత్ర్య దినమున జంటనగరాలలో మోటారుటాక్సీ డ్రైవర్ల సహకార సంఘపు ప్రారంభోత్సవము బషీర్‌బాగ్ నందలి కేంద్ర కోఆపరేటివ్ యూనియన్ హాలునందు జరిపారు. సహకార సంఘముల రిజిస్ట్రారు శ్రీ వి. యస్. రామన్ యీ సమావేశమునకు అధ్యక్షత వహించగా సహకార సంఘముల ప్రాంతీయ సంయుక్త రిజిస్ట్రారు శ్రీ కె. సూర్యనారాయణ జాతీయ పతాకమును ఎగుర వేశారు

క్రొత్తగా ఏర్పడిన ఈ సంఘము జంటనగరముల ప్రజలకు టాక్సీ డ్రైవర్లకు తగు సేవచేయగలదని శ్రీ రామన్ ఆశాభావమును వెలిబుచ్చారు.

సంఘపు అధ్యక్షుడు శాసనసభ్యుడు శ్రీ టి. అంజయ్య ఈసంఘము 2లక్షల మూల ధనంతో నిర్మింపబడిందని చెల్లడి చేశారు.

సంఘపు కార్యదర్శి శ్రీ మహమ్మద్ అప్‌జల్ ఖాన్ ఈ సంఘము ప్రజలకు, టాక్సీడ్రైవర్లకు సాయశక్తులా సేవ చేయగలదని వక్కాణించారు.

పొరుగు రాష్ట్రాలతో సత్సంబంధాల కొరకు ఆలోచన

రక్షణ మంత్రి శ్రీ చవాన్ స్పష్టీకరణ

కొత్తఢిల్లీ, ఆగస్టు 17

అణుశక్తితో నడిచే జలాంతర్గాములను సోవియట్ వద్ద కొనే ఆలోచన లేదని, నేడు లోకసభలో రక్షణ మంత్రి శ్రీ చవాన్ స్పష్టం చేశారు.

శ్రీ ఎ. కె. గుజాల్ ప్రశ్నకు సమాధానం చెబుతూ, రక్షణ మంత్రి, జలాంతర్గాములను కొనుటకు మన ప్రతినిధివర్గం ప్రస్తుతం మాస్కోలో సంప్రదింపులు జరుపుతున్నదని చెప్పారు.

సోవియట్‌వద్ద వీటిని కొనాలని నిర్ణయించుటకు ముందు, అమెరికా, ఇంగ్లండులతో సంప్రదింపుల జరిపామని, చెప్పారు. ఆర్థిక ఇబ్బందులలో ఉన్నందున తాము అప్పుపెట్టలేమని, ఇంగ్లండు, మన వాణిజ్యదళ అవసరాలనుతీర్చే శక్తి తనకులేదని అమెరికా సమాధానం చెప్పటంచేత సోవియట్ వద్ద జలాంతర్గాములకొనవలసివచ్చిందామని మంత్రి చెప్పారు ఈ కొనుగోలును బ్రిటన్ వ్యతిరేకించినమాట యథార్థం కాదు అని శ్రీ చవాన్ స్పష్టంచేశారు.

వియత్నాంలో అమెరికాదురాక్రమణను వ్యతిరేకించండి

సుకర్నో విజ్ఞప్తి

జకార్తా, ఆగస్టు 17

వియత్నాంలో అమెరికా చేస్తున్న దురాక్రమణను వ్యతిరేకించి, వియత్నాంలోని "మనసోదరులకు" సహాయపడవలసిందని "శాంతి - స్వాతంత్ర్యాలను కోరేదేశాలకు" ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్నో నేడు విజ్ఞప్తి చేశాడు.

ఇండోనేషియా 20 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో జరిగిన బహిరంగసభలో సుకర్నో - ఉపన్యసిస్తూ వియత్నాంలో అమెరికా దురాక్రమణను కొనసాగిస్తే మన అంతర్జాతీయ జీవితక్రమానికే అఘాతం కలుగుతుందని అన్నాడు.

ఈ బహిరంగసభకు రష్యా, చైనా, ఉత్తర వియత్నాం, అమెరికాకు చెందిన ప్రముఖ అధికారులు కూడా హాజరయ్యారు.

ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుని ప్రకటన

ముజఫరాబాదు, ఆగస్టు 17

యుద్ధ విరమణ రేఖవెంబడి భారత దళాలు ముందుకు వస్తే వాని తో పోరాడటానికి సుశిక్షితులైన ముజాహిద్‌లు వలసినంత మంది ఉన్నారని ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వ అధ్యక్షులు ఖాన్ అబ్దుల్ హమీద్ ఖాన్ నేడు తెలిపారు.

హయగ్రీవ ఉత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 17

వేదాంతవర్ధినీ సంస్కృత కళాశాలయందు హయగ్రీవ ఉత్సవములు జరుపబడినవి. ఈ ఉత్సవములు 11-8-65 నుండి ప్రారంభమై 18-8-65 వరకు జరిగినవి. 18-8-65వ నాడు సాహిత్య సభ జరిగినది. ఈ సాహిత్య సభకు శ్రీ ఖండవల్లి లక్ష్మీనృసింహ శాస్త్రిగారు అధ్యక్షత వహించిరి. శ్రీ నండూరి విఠల్ నాట్యశాస్త్రమును గూర్చి ఉపన్యసించిరి. శ్రీ ఐ. హనుమానులు భారతీయ సంస్కృతిని గూర్చి యుపన్యసించిరి శ్రీమతి ఎస్. లక్ష్మీదేవిగారు (ఎం.ఎల్.ఏ) వాసరచన, వక్తృత్వపు పోటీలలో నెగ్గిన విద్యార్థులకు బహుమతి ప్రదానము చేసిరి.

కళాశాలవిద్యార్థులసమ్మె ఉపసంహరణకు శాసనసభ్యుల హర్షం

హైదరాబాద్, ఆగస్టు 17

నారము రోజులనుండి కొనసాగుతున్న కళాశాల విద్యార్థుల సమ్మె ముగిసిందని నేడు ముఖ్యమంత్రి శాసనసభలో చేసిన ప్రకటనకు సభ్యులంతా హర్షించారు.

యూనివర్సిటీ అధికారులు విద్యార్థుల ప్రధాన డిమాండ్లు అంగీకరించారని ముఖ్యమంత్రి తెలిపారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టరు డి. ఎస్. రెడ్డి రిజిస్ట్రార్ ఎల్. బి. దేశ్‌పాండే మరియు శాసన సభ్యుడు కె. వి. నారాయణరెడ్డి ఈ సమ్మెను సుఖాంతముగా విరమింప చేయడంలో నిర్వహించిన పాత్రను ముఖ్యమంత్రి ప్రశంసించారు.

గడచిన కొన్ని రోజులలో నగరములో జరిగిన సంఘటనలకు విద్యార్థులు మరియు మనము అంతా విచారాన్ని వ్యక్తము చేస్తున్నామన్నారు.

స్వామి రామానంద సంకల్పం

చండీగర్, ఆగస్టు17

పంజాబీ సూబాకై సంత్ ఫతే సింగ్ ఆమరణాంతర నిరాహార దీక్షను బూనితే ఆతని ఉద్యమానికి వ్యతిరేకముగా తాము గూడా నిరాహార దీక్షను ప్రారంభిస్తామని 87 సంవత్సరాల వయస్సుగల స్వామి రామానంద తీర్థ నిన్న పత్రికా ప్రతినిధులకు తెలిపారు. తాము ఈలోగా పంజాబ్ రాష్ట్రాన్ని పర్యటించి హిందూముస్లిం ఐక్యతకై ప్రచారాన్ని చేయగలమన్నారు

కొత్తగూడెంలో పురపాలక సంఘం ఏర్పాటుకై విజ్ఞప్తి

బొగ్గు గనుల కంపెనీ వారి అధికారం రద్దు కావాలని మెమొరాండం

హైదరాబాద్, ఆగస్టు 17

కొత్తగూడెము పౌరుల ఇబ్బందులన్యాయ సహాయ సంఘము ఛైర్మన్ శ్రీ మీర్ మహమ్మదలీ పారికామికంగా త్వరితగతిని అభివృద్ధి అవుతున్న కొత్తగూడెము పౌరుల జీవన సమస్యలను పరిశీలించుటకై అధికార సంయుక్త విచారణ సంఘము నొకదానిని ఏర్పాటు చేయవలెనని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డికి ఒక విజ్ఞాపన పత్రమును పంపుకొన్నారు.

ముఖ్యముగా ఈ విజ్ఞాపన పత్రములో, 80,000 జనాభా గల కొత్తగూడెములో గృహవసతి సమస్య చాల తీవ్రముగా పరిణమిస్తున్నదని నివేదింపబడింది. సింగరేణి బొగ్గు గనులకంపెనీవారు కొత్తగూడెము పట్టణము నిర్మింపబడిన మొత్తము ప్రదేశమువారిదేనని చెప్తున్నారు. ఇచ్చట గృహ నిర్మాణమునకు స్థలముల నిచ్చుటకుగాని, ఇండ్లు కట్టుటకు ఉత్తరువు లిచ్చుటకుగాని ఏ లాటి రూల్సు లేవు. ఇట్టి సహాయ మంతయూ కంపెనీవారి సానుభూతి మీద ఆధారపడి ఉంటుంది. కంపెనీవారి సానుభూతి లేనియెడల తగు చర్య తీసికొని వేల రూపాయలు వెచ్చించి కట్టిన ఇండ్లు ధ్వంసము చేయబడుచున్నవి.

కొత్తగూడెములో ద్వంద్వ ప్రభుత్వము అమలులో యున్నదని భూమి శిస్తు ప్రభుత్వమువారు విధించి వసూలు చేయుచున్నారు, కాని భూమి కంపెనీవారిదని వారు వాదిస్తున్నారు.

పౌరుల సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి టి.యస్. సదాలక్ష్మికి కొత్తగూడెము గుడిసెల నివాసులు వారి కష్టసుఖములను గురించి సమర్పించుకొన్న విజ్ఞాపనపత్రమును ప్రభుత్వము దృష్టికి తెస్తూ కంపెనీవారు తమంతట తామే తెచ్చిపెట్టుకొన్న అధికారమును రద్దుచేస్తూ కొత్తగూడెమును ఒక పురపాలక సంఘముగా ఏర్పాటు చేయవలెనని విజ్ఞాపన పత్రములో పేర్కొన్నారు. కోర్టుకు ప్రత్యేక భవన ముండవలెనని కంపెనీవారిచ్చిన భవనములో కోర్టు జరగడం ఉచితముగా లేదని కూడా అందులో పేర్కొన్నారు.

చెరకు పంటభూములపై శిస్తు హెచ్చింపు

కూడదని శాసనసభలో పలువురుసభ్యుల వాదన

హైదరాబాద్, ఆగస్టు 17

చెరకు పంట భూమి శిస్తు మదింపు బిల్లునయినా ఉపసంహరించాలని లేదా ప్రజాభిప్రాయ సేకరణకయినా దీనిని సర్క్యులేటు చేయాలని నేడు శాసన సభలో వ్యతిరేకులకు చెందిన పలువురు సభ్యులు కోరారు.

వ్యవసాయదారులపై కొత్తపన్నులు వేసే బదులు మద్య నిషేధాన్నియినా ఎత్తివేయాలని లేకపోతే బెల్లంపై పర్మిటేలనయినా ఇస్తూ ఉండాలని వి. గున్నయ్య(కాం) సూచించారు. మరో కాంగ్రెసు సభ్యుడు వి. మాధవరెడ్డి ఈ పన్నును సమర్థించారు. ఒక ఎకరం చెరకు వేస్తేరు. 8 వందలనుండి 12 వందల ఆదాయము రాగలదన్నారు.

శ్రీ బావిలాల గోపాల కృష్ణయ్య కొద్ది భూములలో చెరకు వ్యవసాయాన్ని చేసే రైతులకు ఈపన్ను మినహాయింపు ఇవ్వాలన్నారు. ఈపన్నును దళవారిగానైనా వేయాలని లేదా వ్యవసాయ ఆదాయపుపన్నునయినా వ్రేళవేట్టాలని సూచించారు. చిన్న కమతాల వారితో సహా ఈ పన్నును వేయడం కాంగ్రెసు ఉద్దేశిస్తున్న సోషలిస్టు విధానానికే వ్యతిరేకమన్నారు.

ఇప్పటికే ఎక్కువపన్నులభారాన్ని మోస్తున్న వ్యవసాయ దారులకు ఈ పన్ను మరీభారం కాగలదని ఈబిల్లును ఉపసంహరించాలని వి రాజగోపాల నాయుడు (స్వతంత్ర) కోరారు.

ఇంకా ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని ఎం. రాం గోపాల రెడ్డి, డి. సీతారామయ్య, లక్ష్మణ స్వామి గోవిందరావు కోరారు.

తెలంగాణాస్థాయికి ఆంధ్రప్రాంతంలోని పన్నురేటును పెంచేబదులు తెలంగాణాలోని పన్నుపై తగ్గించడం తగునని శ్రీ కాశాని వెంకట రత్నం కోరారు. పి.వి. రమణ (కాం), చిన్న కమతాలవారిని ఈపన్నుమండి మినహాయించాలని అన్నారు. పి. నారాయణ రెడ్డి (కాం) ఈబిల్లును సమర్థించారు. వి. విశ్వేశ్వరరావు(కాం) నేటిచర్చను ముగించారు. రేపు రెవిన్యూ మంత్రి ఈబిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తారు.

దివాన్ దేవిడీ వద్ద

22-8-65 ఆదివారం

ఉ॥ 10-00 గం॥

వేలం అమ్మకం

ఉన్నతాధికారి బంగ్లా యొక్క కాంక్రీట్ తయారీ ఫర్నిచర్

అలమారాలు, మడతరీ, డైనింగ్ టేబుల్ డైనింగ్ టేబుల్, కుర్చీలు, సాపాసెట్స్, క్యాబినెట్స్, అలంకరణ వస్తువులుదాండిలీలు, కాంక్రీట్ సీలింగ్ పంఖాలు డ్యూరీలు, ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్ళు, 1949 మోడల్ ఒక పోర్డు మోటార్ కార్ మరియు అనేక రకముల ఉపయోగకరమైన వస్తువులు రంగూన్ టేక్‌వుడ్ దూలములు వాసములు, తలుపులు, కిటికీలు రంగీన్‌మహల్ నుండి విక్రయింపబడినవి మరియు నిర్మాణపు వస్తువులు.

ఆగస్టు 21 శనివారం తనిఖీ.

కె. మూసా అండ్ సన్స్,
అక్షనీర్స్,
ఫోన్: 44111.

అమ్మకమునకు

(1) అమెరికన్ మేక్ బ్యాండ్ పామిషన్: 14" స్టాండ్‌తో మరియు 14" ముందము వరకు టింబర్ కోయుటకు తగియున్నట్టి ఉపయోగించనట్టి బ్యాండ్ సా.

(2) ఫ్లయి ప్రెస్: (3) టింబర్‌లో ఎల్లోరా స్తంభములు. (4) ఎగ్జిక్యూటివ్ చెక్‌వుడ్ టేబుల్స్ 5'×3½×2½'4'4"×3'×3½. (5) అలమరా (ముందువైపు అద్దం గలది) 6'×3'×1½"(6) అలమరా-9'2"×3'9×17". (7) చెక్ కౌంటర్ 8'9"×1'6" ముందువైపు అద్దంతో బిగించియున్నది. రియర్‌లో తలుపులు. (8) ప్యాటిషన్స్ (9) ఆఫీసు మరియు గృహములకు పనికివచ్చే అనేక రకముల టేకు మరియు టేక్ ఫినిష్.

సాబా & కంపెనీ,
208. చిరాగ్ అలీవీధి, బిసినిటీ డైరెక్టర్
ఇండస్ట్రీస్ & కామర్స్ కార్యాలయం
తనిఖీ: ఉ॥ 9-0 నుండి 12-30 మరియు సా॥ 4-0 నుండి 5-0 గం॥ మధ్యన

సెంట్రల్ రైల్వే టెండర్ నోటీస్

దిగువ సుచాహరించిన పనికి 28-8-1965 మధ్యాహ్నం 18-0 గం॥ వరకు అందునట్లుగా డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ వారు సీల్డుకవర్లలో టెండర్లు కోరుచున్నారు.

పని పేరు	అంచనా మొత్తం	చెల్లించవలసిన డిపాజిట్ సెక్యూరిటీ డిపాజిట్	ధరావతు పైకం
(1) (i) చింతలపల్లి స్టేషన్ యార్డులో రేకితో కాని, మిషన్‌తో కాని పగులగొట్టబడిన 1½" గేజ్‌స్టోన్ బ్యాలెస్టు రైల్వే గ్రౌండ్‌లో సరఫరాచేసి తుప్పవేయుట.	8 5,664M (2,00,000 Cft)	824/-	1,800/-
(ii) చింతలపల్లి స్టేషన్ యార్డులో స్టోన్ బ్యాలెస్టును ఇ. డి./ పోవర్/ ట్రాఫిక్ బ్యాలెస్టు బ్యాగ్‌ల లో నింపుట.	8 5,664M (2,00,000 Cft)	50/-	200/-

ఇతర వివరములు, టెండర్ ఫారం ఖరీదు రు. 2/- (రెండు రూపాయిలు) చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సికింద్రాబాద్ నుండి 27-8-65 సా॥ 15-0 గం॥ లోపు పొందవచ్చును.

సెంట్రల్ రైల్వే టెండర్ నోటీస్

డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్ ప్రాంచి) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారు 4-9-1965 మధ్యాహ్నం 18-0 గం॥ వరకు సీల్డుటెండర్లు కోరుచున్నారు.

వరుస సంఖ్య	పని పేరు	పనియొక్క అంచనా విలువ	డిపాజిట్ చేయవలసిన ధరావతు పైకం
1. పూర్ణా:	క్లాస్ IV స్టాఫ్ కు టైప్ I క్వార్టర్స్ 48 యూనిట్ల నిర్మాణం.	1,80,080/-	8,750/-
2. పూర్ణా:	టైప్ II క్వార్టర్స్ 36 యూనిట్లు టైప్ III క్వార్టర్స్ 14 యూనిట్ల నిర్మాణం.	2,28,854/-	5,720/-
3. పూర్ణా:	విశ్రాంతిహాల్ విస్తరణ మరియు అదనపు పాయిఖానా మరియు మూత్రశాలలు.	28,169/-	580/-
4. పూర్ణా:	రైల్వే కాలనీలోని రోడ్ల అభివృద్ధి.	11,468/-	290/-

ఇతర వివరములు, టెండర్ ఫారములు ఖరీదు రు. 2/- (రెండు రూపాయిలు) చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్ 'నార్త్') సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి 8-9-1965 మధ్యాహ్నం 12-0 గం॥ లోపు పొందవచ్చును. ఏ సందర్భంలోను టెండర్ ఫారం ఖరీదు వాపసు యివ్వబడదు, ధరావతుపైకం చెల్లించకుండా పంపే టెండర్లు పరిశీలించబడవు.